

# సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం


-జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

4లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 30, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




# పల్లె ఖజానా.. ఖాళీ

2 లో..

## బకాయి పడ్డ బిల్లులు

**ముందుకు సాగని పనులు**

**అధికారుల పాలనలో తప్పని అవస్తలు**

**ఎన్నికలు నిర్వహించాలంటున్న జనం**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. పల్లె సీమలే దేశ అభివృద్ధికి పట్టు కొమ్మలు. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఈ సంవత్సరం జనవరి 31న సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఫిబ్రవరి 2 నుండి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. అధికారుల పాలనలో అవస్థలు తారా స్థాయికి చేరాయి. ప్రత్యేక అధికారుల పాలన 6 మాసాలు గడిచినప్పటికీ ప్రభుత్వము ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడుదోంది

అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో నిధుల కొరత గ్రామ పంచాయతీలను వేధిస్తుంది. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీల ఖజానా ఖాళీ అయింది. లక్షల రూపాయాల్లో బిల్లులు బకాయి పడ్డాయి. ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పనులు చేసుకుంటూ వెళ్తున్నారు. పంచాయితీ కార్యదర్శులు అప్పులు తెచ్చి మరి పనులు గ్రామాల్లో చేస్తున్న సంగతి తెలిసిందే. బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీల నిర్వహణ ఆర్థిక భారంగా



# మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

ప్రభాతవార్త, సూర్యాపేట

మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ తెలిపారు. భానుపురి జిల్లా సమైక్య సూర్యాపేట జిల్లా6వ సర్వసభ్య సమావేశం సూర్యాపేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా

2లో...

# గుట్టలను మింగేస్తున్న.. మైనింగ్ మాఫియా

## హవ్వా ... ఇవేమి కనికట్టు కథలు

**భువనగిరి, ప్రభాతవార్త :** కళ్ళెదుటనే కోట్లాది రూపాయల ఖనిజ సంపద కరిగిపోతుంది. వాటిని పరిరక్షించాల్సిన అధికార యంత్రాంగం కళ్ళుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తుండడంతో జిల్లాలో ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాది రూపాయల మైనింగ్ సంపద అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. గత కొంతకాలంగా రికార్డుల్లో కొంతమంది అనుమతులు పొంది క్వారీలు నిర్వహిస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం దొడ్డిదారి లీజులు పొంది యద్ధేశ్చగా అక్రమంగా క్వారీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. జిల్లాలో 136 క్వారీలు నిర్వహిస్తున్నట్లు మైనింగ్ శాఖ అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, పోచంపల్లి మండలాల్లో క్వారీల నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు చేసిన ఫిర్యాదులు బుట్టదాఖలయ్యేయే తప్ప అక్రమార్కులపై కొరడా జులిపించిన దాఖలాలు లేవని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ బ్లాస్టింగ్, పేలుడు పదార్థాల దుర్వినియోగం జరుగుతుంటే మైన్స్ సేఫ్టీ, పోలీసు విభాగం, కాలుష్య నియంత్రణ



- కళ్ళుండి చూడలేని కబోదులు
- కళ్లముందే కరిగిపోతున్న కోట్లాది రూపాయల ఖనిజ సంపద
- బ్లాస్టింగ్ మోతలతో దద్దరిల్లుతున్న క్వారీలు
- బీటలు పడుతున్న గృహనిర్మాణాలు
- లబోదిబోమంటున్న సమీప గ్రామాల ప్రజానీకం
- చెత్తబుట్టల పాలవుతున్న ఫిర్యాదులు
- లోకాయుక్త, మానవహక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తున్న బాధితులు

2 లో..

# పల్లె ఖజాన ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

పరిణమించింది. అని కార్యదర్శులు అంటున్నారు. కనీసం పారిశుద్ధ్య పనులు కూడా చేపట్టలేని దుస్థితి ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయితీలను కలుపుకొని సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, 23 మండలాలు ఉన్నాయి. సుమారు 20 కోట్ల రూపాయల వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తుంది. నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయితీలు 33 మండలాలు ఉన్నాయి. 45 కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు, 17 మండలాలు ఉన్నాయి. సుమారు 14 కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తుంది. కోట్ల రూపాయల్లో బిల్లులు పెండింగ్లో ఉండడంతో గ్రామాల్లో పనులు ఎలా చేపట్టాలో అర్థం కావడం లేదని ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఒత్తిడి తట్టుకోలేక గ్రామాల్లో పనులు చేయలేక ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 20 నుంచి 30% వరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు సెలవులపై వెళ్లారు. పలు కారణాలను చూపిస్తూ సెలవులు మంజూరు చేసుకొని వెళ్లిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయతీల నిర్వహణ బాధ్యత ఇబ్బందిగా మారింది. ఆర్థిక వనరులు లేకపోవడం ప్రభుత్వాలు అభివృద్ధి నిధులు మంజూరు చేయకపోవడం సమస్యగా తయారైంది. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పాడింది. ఒక్కొక్క కార్మికుడికి నెలకు రూ. 8,500 గ్రామ పంచాయతీలు చెల్లిస్తున్నాయి అవి కూడా నెలవారీగా ఇవ్వకపోవడంతో ఎంతో మంది కార్మికులు ఉద్యోగాలు మానేసి వెళ్లిపోతున్నారు. కొత్తగా ఎవరు ముందుకు రాకపోవడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పడుతున్న బాధలు చెప్పనలవి కాకుండా ఉంది. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు సైతం కొన్ని మాసాలుగా విడుదల చేయలేదు. ఈ క్రమంలో పనులు చేపట్టడం తలనొప్పిగా మారింది. గ్రామాల్లో గత రెండు మాసాలుగా సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపించాయి. వాటిని అదపు చేయడంలో ప్రత్యేక అధికారులు పడ్డ బాధలు వర్ణనాతీతం. సోంత ఖర్చులు పెట్టుకొని దోమల నివారణ మందులను పిచికారి చేయించారు. బ్లీచింగ్ పౌడరు వేయించారు. మురుగు గుంటల్లో నిలువ ఉన్న నీటిని తొలగించారు. వీధుల్లో చెత్తా చదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అన్ని పనులు కూడా సొంతంగా ఖర్చుపెట్టి చేశామని కార్యదర్శులు అంటున్నారు. అక్టోబర్ 2 నుంచి గ్రామాల్లో దసర పండుగ సంబరాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు జరగనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన నిర్వహణ బాధ్యత కార్యదర్శులు తీసుకోవాలి. పైసా లేకుండా పనులు ముందుకు సాగేదెలా అని ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా నిధుల కొరత కారణంగా గ్రామాల్లో వీధి దీపాలు కూడా వేయలేని పరిస్థితి ఏర్పడింది. తరుచుగా మంచినీటి పైపులు లీక్ అవుతున్నాయి. మరమ్మత్తులు జరపాలంటే నిధుల కొరత వెంటాడుతుంది. ప్రతిగ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఉందది. డీజిల్ పోసేందుకు నిధులు లేకపోవడంతో ట్రాక్టరన్లను సైతం పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాము మాత్రం ఎంత మేరకు చేతి మించి ఖర్చు పెట్టుకుంటామని కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు అంటున్నారు. సమస్యలు తిష్టవేస్తున్నాయి. నిధుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. బ్లీచింగ్ పౌడర్ చేతిపంపుల మెటీరియల్ కొనుగోలు చేయాలంటే నిధులు లేవు. ఈ క్రమంలో అప్పులు చేయక తప్పడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయితీలకు నిధులు విడుదల చేస్తే తప్ప అధికారులు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంది. వారు కూడా చేతులు ఎత్తివేస్తే గ్రామాల్లో సమస్యలు విలయతాండవం చేస్తాయి. చేసిన పనులకైనా బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలన 6 మాసాలు పూర్తయినందున గ్రామ పంచాయతీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామ పంచాదయతీలన్నీ సమస్యల వలయంలో కూరుకుపోతాయని అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో పనులు చేపట్టలేక మరికొంతమంది కార్యదర్శులు సెలవుపై వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

# గుట్టలను మింగేస్తున్న మైనింగ్ మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)



మండలి పరిధిలోకి వస్తాయే తప్ప తమ పరిధిలోకి రావంటూ మైనింగ్ శాఖ అధికారులు పేర్కొంటుండడం గమనార్హం. వాస్తవంగా అక్రమార్కులపై టీజీపీఎస్, ఈటీఎస్ పద్ధతుల్లో సర్వే చేసి కొరడా జులిపించాల్సిందిగా మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ మైనింగ్ శాఖ చేతులు దులుపుకుంటున్నారు. ఇంజనీరింగ్ విభాగాల క్రింద చేపట్టిన ఎంపీ రికార్డుల్లో పేర్కొన్న మొత్తంలో జీవో నెంబర్ 23 ప్రకారం సీనియరైజ్ కింద రూ.15,62,68,600లు చెల్లింపులు జరిగితే రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు కృషి వల్లనే ప్రభుత్వానికి ఆదాయం జమ కూరినట్లు పేర్కొంటున్నారు. క్వారీలు లీజు దారుల నుంచి ల్యాండ్ అసైన్‌మెంట్, మినరల్ బేరింగ్ భూములపై సెస్‌ను కలిగిన రూ.39,95,33,216లు వసూలు అయినట్లు మైనింగ్ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు 2021-2022 నుంచి 2024 -2025 మధ్యకాలంలో జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ రూ.70,65,46,310లు వసూలు అయినట్లు మైనింగ్ శాఖ ఆర్భాటంగా నివేదికల రూపకంగా గణంకాలు వెల్లడిస్తున్నా కళ్ళెదుటనే యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం సమీపంలోనే అడ్డగోలుగా మైనింగ్ మాఫియా గుట్టలను ఆనవాళ్ళు లేకుండా తూట్లు పొడవడమే కాకుండా ప్రకృతి రమణీయతను కొల్లగొడుతున్న కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. గుట్టల పుణ్యక్షేత్రానికి కూతవేటు దూరంలోనే వల్లాపురం, దాతరపల్లి, తదితర పరిసర గ్రామాలకు సమీపంలో మైనింగ్ మాఫియా గుట్టలను పొడి చేస్తూ బాహటంగానే ఖనిజ సంపదను దోచేస్తున్నా అటు రెవెన్యూ శాఖ, ఇటు మైనింగ్ శాఖ చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గుట్ట మండలంలో సుమారుగా ఆరు గ్రామాల్లో ఏ గుట్టను చూసిన అడ్డగోలుగా తవ్విన ఆనవాళ్ళే దర్శనమిస్తున్నాయి. సుమారుగా 20 ఫీట్లలోతు తవ్వకాలు జరపడంతో కొన్ని గ్రామాల్లో తవ్వకాలు జరిపిన ప్రదేశాలు చెరువులను తలపిస్తుండడం మైనింగ్ మాఫియా దోచుకుంటున్న అక్రమాలకు నిలువెత్తు నిదర్శనం. బొమ్మలరామారం మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్న క్వారీల్లో నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు పేలుస్తుండడంతో క్వారీలకు సమీపంలోని గ్రామాల్లో ఇండ్లు బీటలు పారుతున్నాయని కొంతమంది లబ్ధిదారులు నేరుగా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. విసిగి వేసారిన సదరు బాధితులు ఇటీవల లోకాయుక్త, మానవ హక్కుల కమీషన్‌కు ప్రజాపోరాట సమితి ప్రతినిధులు అయిన మైలారం జంగయ్య, పీత శ్రీనివాస్, వట్టిపెల్లి సుదర్శన్, శ్రీకాంత్ సారథ్యంలో నేరుగా తమ గోడును వెళ్ళబోసుకుని అక్రమార్కులపై కొరడా జులిపించి, బాంబుల మోత నుంచి తమకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కళ్ళెదుటనే కోట్లాది రూపాయల మైనింగ్ సంపద అడ్డగోలుగా అందిన కాడికి దోచుకుపోతున్న అక్రమార్కులపై కొరడా జులిపించేందుకు క్షేత్రస్థాయిలోకి వెళ్ళాల్సిన సంబంధిత అధికారులు కార్యాలయాలల నుంచి అడ్డుగు పెట్టకుండా జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా నివేదికలు సమర్పిస్తూ మామూళ్ళ మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలకు మానవహక్కుల, లోకాయుక్త కమీషన్‌లకు ఫిర్యాదులు వెళ్ళడమే నిదర్శనం.



ఇప్పటికైనా రాజధానికి సమీపంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్లాది రూపాయలు విలువ చేసే మైనింగ్ సంపదను నిబంధనలను విరుద్ధంగా దోచుకుంటున్న అక్రమార్కులపై కొరడా జులిపించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ బాంబుల మోతతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడపుతున్న పల్లె ప్రజానీకానికి ఏ మేరకు రక్షణ కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

# మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలి

(మొదటి పేజీ తరువాయి..)

హాజరై జిల్లాలోని 23 మండల సమైఖ్య అధ్యక్షులకు కార్యదర్శులకు కోశాధికారులకు ఉపాధ్యక్షులకు సహాయ కార్యదర్శులకు సంఘాల నిర్మాణం జీవనోపాధికి ఆర్థికంగా ఎదగడానికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మహిళా సంఘాలు కోటీశ్వరులుగా చూడాలని ఉందని సంఘాలన్నీ ఆర్థికంగా బలపడాలని దానికి గాను అధికారులు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలపిపారు. జిల్లాలోని 579 గ్రామ సంఘాలకు గాను 1,82,074 సభ్యులు కలిగి ఉన్నారని వీరందరికీ పటిష్ట పుస్తక నిర్వహణ గురించి ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సంఘ నాయకులు వీరికి విధులలో సహాయం చేయాలని అలా పక్షంలో క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సంఘ సమావేశాలకు క్రమం తప్పకుండా సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ తేజస్ ఆదేశించడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంకు లింకేజీ ద్వారా 590 కోట్లు రూపాయలు సభ్యులు అందించేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జీవనోపాదులు విభాగంలో మహిళలు ఆర్థిక ప్రగతికి, వ్యాపారవేత్తలుగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణలు ఇవ్వాలని 200 పాడి గేదెలను లబ్దిదారులకు త్వరగా అందించుటకు తన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర జీవనోపాదులలో భాగంగా మహిళలందరూ స్కూల్ పిల్లల యూనిఫార్మ్స్ తొందరగా అందించినందుకు కలెక్టర్ అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించడం జరిగింది. పిల్లలో సృజనాత్మకతను పెంపొందించడం కోసం ఇంగ్లీష్ స్కిల్స్‌ను పెంచేందుకు ఉపాధ్యాయులకు జిల్లాలో తగిన శిక్షన ఇప్పించడం జరిగిందని, సంఘ సభ్యులు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలని గ్రామాలలో ఆరోగ్య అవగాహన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళలందరికీ చట్టాలపై అవగాహన ఉండేలా, ఎవరికైనా ఆపద అవసరం ఏర్పడితే తోటి మహిళలందరూ కూడా వారికి ధైర్యం చెప్పేలా ఉండాలని ప్రభుత్వం కూడా అందుకు సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. సభ్యులందరికి ఆర్థిక సామాజిక ప్రయోజనం కల్పించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించడం జరిగిందది. ముందుగా సంఘాలతో కలెక్టర్ స్వచ్ఛత ఈ సేవ, పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛత ఈ సేవ వారోత్సవాల్లో భాగంగా సెల్ఫీ దిగారు. స్వచ్ఛఈ సేవలో భాగంగా పచ్చదనం పరిసర సరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు పెట్టిన బ్యానర్‌లపై కలెక్టర్ స్వయంగా సంతకం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రతి ఒక్కరు ఇంకొక 50 మందికి అవగాహన కల్పించాలని అభివృద్ధి చెందిన దేశాలలో తను పాటించడంతో పాటు ఇతరులు పాటించేలా వ్యవహరిస్తారని అది మనం అవర్చుకోవాలని కలెక్టర్ సూచించడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ వివి అప్పారావు, డిపూనయటీ సీఈవో శిరీష అడిషనల్ డిఆర్డిఓ సురేష్ జిల్లా సమైక్య కార్యదర్శి రమణ, కోశాధికారి కృష్ణవేణి డిపిఎం ఐబిటి లక్ష్మీనారాయణ డిపిఎంలు సమాఖ్య పాలకవర్గ సభ్యులు అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు సాయంకాల వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహకులు బాలశౌరి, అప్పిరెడ్డి, అచ్చయ్యలు మాట్లాడుతూ 45రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం 80 ఫీట్ల జాయింట్ వీల్, బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖ ద్వారం, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, క్రాస్ వింగ్‌తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపుమురళి, పాలెపు వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్‌బాల్ పోటీలకు హాలియా విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో అక్టోబర్ 1,2 తేదీల్లో జరగబోయే అండర్-17 విభాగం ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పుట్‌బాల్ పోటీలకు హాలియా మున్సిపాలిటీకి చెందిన చింతలచెర్వు తేజు ఎంపికయ్యారు. తేజు ప్రస్తుతం చండూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ పదవ తరగతి చదువుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అర్జున్, కోచ్ లింగ్యానాయక్‌లు తెలిపారు. తేజు ఎంపిక పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ తేజును అభినందించారు.

## చర్చి స్థలానికి హద్దులు నిర్ణయించాలని వినతి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



హాలియా సమీపంలోని కొత్తపల్లి రైతు వేదిక పక్కన క్రిస్టియన్ మైనార్టీ హాల్ కమిటీ స్వాధీనంలో కబ్జాలో ఉన్న స్థలంలో పెద్దలు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ అధికారులైన రెవిన్యూ శాఖ ద్వారా హద్దులు వేయించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఏలిషారావు అధ్వర్యంలో కమిటీ లో ఉన్న సేవకులు అదివారం స్థలంలో ప్రార్థించారు. కమిటీ హాల్ కొరకు 2018 నుంచి ఈరోజు వరకు అధికారికంగా హద్దుల కొరకు అప్పిల్ చేస్తూనే ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏసన్న, పరమేష్, రాజ్‌పాల్, మిల్కీ, రాజ్‌మోషే, జైపాల్, ప్రభాకర్, మనోహర్, సురేష్, జాన్‌మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాసుల రఘునందన్‌గౌడ్ జన్మదిన వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి రఘునందన్‌గౌడ్‌కు షాలువాతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి మిఠాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జయచందర్‌రెడ్డి, నారగోని మహేష్‌గౌడ్, పిట్టల శ్రీనివాస్, కుశంగుల గణేష్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్, కట్ట ప్రభాకర్, తుమ్మల నర్సింహారెడ్డి, బిజెవైఎం మాజీ జిల్లా ఉపాద్యక్షులు పొట్ట నవీన్, కాసుల అజయ్‌కుమార్, వెంకటేశం, తంగళ్లపల్లి రవి, ఓవల్దాస్ మహేష్, వేముల శ్రీకాంత్, కాసుల సాయికుమార్, కాసుల రఘు, ప్రశాంత్‌రెడ్డి, మున్నా తదితరులున్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం,సెప్టెంబర్29,ప్రభాతవార్త :** స్థానిక శ్రీకోదండ రామాలయ కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. హుజూర్‌నగర్‌కు చెందిన గెల్లి కృష్ణమూర్తి సావిత్రమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు రూ.15,116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి విరాళాలు అందజేయాలని కోరారు. దాతలను అభినందించారు.



## కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

హిందూ దేవాలయాలు ప్రభుత్వ ఆదీనం నుంచి విముక్తి కొరకై ఈ నెల 30న చేపట్టిన భువనగిరి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని విహెచ్‌పి మండల అధ్యక్షులు ఐతరాజు స్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 23న తిరుపతిలో జరిగిన విహెచ్‌పి కేంద్రీయ మార్గ దర్శక మండలి సమావేశంలో ప్రభుత్వం నుంచి దేవాలయాలు విముక్తి కొరకై ఉద్యమాలను నిర్వహించాలని తీర్మాణించినట్లు ఆయన తెలిపారు. ప్రతి విహెచ్‌పి కార్యకర్త, హిందువులు ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ వద్దకు లక్షలాదిగా తరలి రావాలని కోరారు. ఆయనతోపాటు నారాయణపురం మండల ఉపాధ్యక్షులు రాసమల్ల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలక్రిష్ణ, కిషోర్, సుర్వి రాజు, ఉప్పుగుల గిరిబాబు తదితరులున్నారు.

## నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) అనుబంధ నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎన్నుకున్నారు. నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా పాకాల నరసింహ, టికె ప్రకాష్, గౌరవాధ్యక్షులుగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా సిహెచ్.రాజు, కోశాధికారిగా జి.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పిఎల్ఎన్.శర్మ, కె.అప్పారావులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలిమేల నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు, గిరిధర్, శ్రీనివాస్, రామకృష్ణ, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం


*నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త*



నందికొండ మున్సిపాలిటీలోని 6వ వార్డులో సిసి రోడ్డు పనులను మాజీ జిల్లా జడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మెన్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి విక్రమ్, 5వ వార్డు కౌన్సిలర్ హీరకార్ రమేష్ జి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, కాంట్రాక్ట్ సీతారాం నాయక్, కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంద కిషోర్, చిత్రం శ్యాము, పిట్ట సైదులు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఆరో వార్డు టిసి, కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఈ రోడ్డు కోసం ఎదురు చూశాము ఎంతోమంది అధికారుల దగ్గరికి తిరిగాము, ఎన్నో ఇబ్బందులు పడ్డాము, మా యొక్క బాధలు విన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ వెంటనే సిసి రోడ్లు మంజూరు చేయించడం చాలా సంతోషకరంగా ఉంది. ఆరో వార్డు టీసీ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే చైర్మెన్, వైస్ చైర్మెన్, కమిషనర్, కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ తండ్రి మృతికి సంతాపం

*కోదాడ ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు నీటి పారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం హైదరాబాదులోని వారి నివాసంలో మృతి చెందాడు పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ ఎన్నికైన వెంకట రత్నం బాబు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, వేమన, విద్యాసాగర్‌లు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*





ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామ్మూర్తి మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నేరడిగొమ్ము మండలం బుగ్గతండాకు చెందిన లోటావత్ భీముడు(23), అతని అన్న కుమారుడైన వెంకటేష్ (8) ఇద్దరు కలిసి ఆదివారం ఉదయం తమ ద్విచక్రవాహనంపై నాంపల్లి మండలం రేఖ్యాతండాలో గల బంధువుల ఇంటికి వెళ్లుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ - సాగర్ రాష్ట్ర రహదారిలో కొండమల్లేపల్లి మండలం చెన్నారం గేట్ మూల మలుపు వద్ద హైదరాబాద్ నుంచి ఐదుగురు విద్యార్థులు కారులో చీరాలకు వెళ్లుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బాలుడు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ బీముడుని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుప త్రికి తరలించామని ప్రమాదానికి కారణమైన కారు అందులో ఉన్న ఏదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా తుల నగేష్‌కు సన్మానం

*శాలిగౌరారం 29 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి అక్షర ప్రతిభ పురస్కారాలకు నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన తుల నగేష్ ఎంపికయ్యారు. అక్షర ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయిలో అక్షర ప్రతిభ పురస్కారాలకు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శనివారం రాత్రి సూర్యాపేటలోని లక్ష్మి గార్డెన్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం తుల నగేష్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (చెరువుగట్టు)లో హింది ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**మద్దిరాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని గోరెంట్ల గ్రామంలో ఆదివారం 1991-1996 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 28ఏండ్ల తరువాత కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా నాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలి

మునగాల ప్రభాతవార్త:

సమాసేవ లక్ష్యంగా ముందుకు ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మునగాల హై స్కూల్లో శంకర కంటి ఆసుపత్రి(హైదరాబాద్) సనేలా హెల్త్ వారి సహకారంతో మునగాలకు చెందిన సామాజిక సేవా కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గంధం సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునగాల సర్కిల్ సిఐ బి.రామకృష్ణారెడ్డి, కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. ఎంతోమంది దృష్టి లోపంతో బాధపడుతున్నారని, వారి కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఇలాంటి క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వం తరపున కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే మరింత మందికి లబ్ది కలుగుతుందన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యకర్తలు పూర్తిగా తీసుకొని పేద ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం విషయంలో సహాయం అందించాలని కోరారు. మునగాలలో సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులును అభినందించారు. మునుముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో యువజన సంఘాలు ముందుకు వచ్చి ప్రజలు మరింత చైతన్యం తేవాలని కోరారు. ఈ సందర్భంగా ఈ క్యాంపులో 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మంది కంటి లోపం గుర్తించారు. వారిని ఆపరేషన్ల కోసం ఉచితంగానే బస్సులో హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మాజీ ఎంఈఓ ఒరుగంటి రవి, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, ప్రముఖ లెక్చరర్ తాటికొండ శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ శాకమూరి అప్పారావు, చిల్లంచర్ల ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ గంధం రాము, అంకమ్మ రావు, మాజీ వార్డు సభ్యులు ఎల్.శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, యువజన సంఘాల నాయకులు రావులపెంట రాజ సింహం, రాయల సతీష్, తంగెళ్ల చిన్న పాల్గొన్నారు.






## కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

కోదాడ ప్రభాతవార్త:



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థినులు కరాటేలో బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిర్వహించిన 22వ జాతీయ కరాటే-కుంగ్-ఫూ ఛాంపియన్‌షిప్ పోటీలో డిప్లొమా రెండవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులు ఎస్.సింధు, జి.సంధ్య, కే.అఖిల బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థినులకు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కరాటే శిక్షకురాలు మాధవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం



-జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

కోదాడ ప్రభాతవార్త:

సామాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉంటుందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు. కోదాడ అవోపా 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక గుడు గుండ్ల అప్పయ్య పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. వైశ్యులు ఎల్లప్పుడూ సామాజిక సేవా దృక్పధాన్ని కలిగి ఉంటారన్నారు. పరుల హితం కోసం ఇతరులకు పలు రకాల సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. కోదాడలో రెండు దశాబ్దాలుగా అవోపా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమన్నారు. ఆర్యవైశ్య మహిళలు సేవా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా రాణించాలన్నారు. మహిళా రిజర్వేషన్లు ఏర్పడి ఉన్నాయి, కాబట్టి పురుషులతో సమానంగా రాణించేందుకు సిద్ధం కావాలన్నారు. అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలను తమ సంస్థ తరపున అవసరమైన ప్రజలకు అందిస్తున్నామన్నారు. విద్యానిధి ద్వారా ప్రతి సంవత్సరము ఎంపిక చేసిన విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందిస్తున్నా మన్నారు. అదేవిధంగా తమ సంస్థ నుండి వృద్ధులకు పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 48 మంది విద్యార్థులకు విద్యా నిధి నుండి సహకారం అందించడమే కాక పలు కోర్సులలో ఆధిక్యత కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పదిమంది వృద్ధులకు పెన్షన్లను అందజేశామన్నారు. అవసరంలో ఉన్న ఆర్యవైశ్యులను ఆదుకోవడమే తమ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. అనంతరం 2024-26 సంవత్సరానికి ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశ్వరరావు, వంగవీటి లోకేష్, బొగ్గరపు రామ్మూర్తి, చారుగుండ్ల రాజశేఖర్, ఒరుగంటి శ్రీనివాసరావు, స్వామి, శ్రీనివాసరావు, గరినే కోటేశ్వరరావు, ఒరుగంటి ప్రభాకర్, గరినే శ్రీధర్, పెనుగొండ శ్రీనివాసరావు, పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ బాధ్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం

నడిగూడెం,సెప్టెంబర్29,ప్రభాతవార్త :

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి మృతిపట్ల మండల కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు. పురుషోత్తంరెడ్డి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుర్రం నీలిమాగాంధీ, భిక్షపతి, మల్లేష్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నలినిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, శ్రీరామ్, విజయ్, వంశీ, దినేష్, తదితరులు సంతాపం తెలిపారు.

## కంపచెట్లు తొలగించాలి

నడిగూడెం,సెప్టెంబర్29,ప్రభాతవార్త :

వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సింగిల్ రహదారులకు తోడు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు విపరీతంగా కంపచెట్లు పెరిగాయి. చాకిరాల, సిరిపురం, కరివిరాల, బృందావనపురం, వేణుగోపాలపురం, వల్లాపురం, తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా ఉన్నాయి. మూలతిరుగుళ్ళ వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి వెంటనే కంపచెట్లను తొలగించాలని, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతు బంధు నిధులు విడుదల చేయాలి

నడిగూడెం,సెప్టెంబర్29,ప్రభాతవార్త :



రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలం లోని బృందావనపురం గ్రామంలో ఆదివారం సీపీయం మహాసభలో ఆయన మాట్లాడారు. కాసాని సోమయ్య జెండా ఆవిష్కరించారు. వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. రైతు బంధు నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపరిహారం మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతులను నష్టపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ముత్యాలు, కొర్లట్ల శ్రీనివాస్, వెంకటనారాయణ, శ్రీను, అంజయ్య, నర్సింహులు, లక్ష్మీ కాంతయ్య, నాగార్జున్, మహేష్, ప్రకాష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు. గ్రామశాఖ కార్యదర్శులుగా ఎం.వీరస్వామి, పీ.సత్య నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భరత్ బాబుకి ఘన సన్మానం

మునగాల ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి అక్షర ప్రతిభా పురస్కారానికి ఎంపికైన వి.భరత్ బాబుకి అక్షరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర ప్రతిభా పురస్కార ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మునగాల మండలం జగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఒక్కం తుల భరత్ బాబు గత 22 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థకు, పాఠశాల అభివృద్ధికి, చేసిన కృషికి వివిధ రంగాల్లో చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం సన్మాన గ్రహీత భరత్ బాబు మాట్లాడుతూ.. సామాజిక కార్యక్రమాలు విద్యారంగంపై చేస్తున్న సేవలు గుర్తించడం సంతోషకరంగా ఉందన్నారు. దీంతో మరింత బాధ్యత పెట్టినట్లుగా ఉండటంతో పాటు మరిన్ని కార్య క్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ వై.రాంకుమార్ రెడ్డి, అధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర చారి, సుభాష్ చంద్రబోస్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నడిగూడెం,సెప్టెంబర్29,ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం నుంచి తెల్లబెల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. నెలల తరబడి బీటీ రోడ్డు నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఉన్న రోడ్డును తవ్వి కంకర పోయడంతో కంకర రాళ్ళు తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ద్విచక్రవాహనచోదకులు మరింత ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు మండలంలోని వివిధ గ్రామాలకు ప్రయాణిస్తుంటాయి. కోదాడ, సూర్యాపేట, తదితర పట్టణాలకు కూడా వాహనాలు ప్రయాణిస్తాయి. కంకర తేలి రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి గావించాలని సతీష్ కోరారు.

# భౌతిక దేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల





*నల్లగొండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆదివారం కనగల్ మండలం ఎం.గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ నాగులవంచ శేఖర్‌రావు మాతృమూర్తి నాగులవంచ సక్కుబాయమ్మ మరణించడంతో వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, కనగల్ మాజీ ఎంపీపీ ఎస్‌కె.కరీంపాషా, కనగల్, జి.ఎడవెల్లి సింగిల్‌విండ్ చైర్మన్‌లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్‌లు, మాజీ వైస్ ఎంపీపీ రామగిరిశ్రీధర్‌రావు, నాయకులు గోన రవీందర్‌రావు, పార్టీ కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు పాలకూరి సైదులు, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, బోయపల్లి జానయ్య, రేగట్టే మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, స్థానిక నాయకులు బీరెల్లి నాగరాజు, వారాల నరసింహ, కోటేశ్వర్‌రావు, బాణాల రవి, ఐతరాజు, కోటేష్ , గోపి, సిర్సువాడ గోపి, రాయలగిరి తదితరులు వెంట ఉన్నారు. అనంతరం పట్టణంలో అశోక గార్డెన్స్‌లో కూరెల్లి రమణాచారి, సతీమణి కూరెల్లి సువర్ణ దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, 7వ వార్డు కౌన్సిలర్ మారగోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గామాత పూజలో...**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి 38వ వార్డు శివాజీ నగర్‌లో ఆదివారం దుర్గమాత భవాని పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షలో ఉన్న భవానీలు అమ్మవారి తీర్ధప్రసాదాలను కంచర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమిస్తాం

-టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



**నల్లగొండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** ఉదో య్యగుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమిస్తానని టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని జడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నల్లగొండ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, నూతన పీఆర్‌సీ, సీపీఎస్ రద్దు అంశాలపైన కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అధికారుల సస్పెన్షన్ అంశం రాష్ట్ర వ్యాప్తంగా అగ్గిరాజుకుందని తెలిపారు. కొంతమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీఎస్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూనే ఉద్యోగుల సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడుతామన్నారు. అనంతరం నల్లగొండ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షునిగా ముజుబుద్దీన్, జిల్లా అధ్యక్షునిగా మసక శ్రీనివాసరావు, ఉపాధ్యాక్షులుగా చరిత్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు రెడ్డి, జిల్లా కోశాధికారిగా సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా అమరేందర్ గౌడ్, ఇస్మాయిల్, వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి ఎ. సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్, జడ్పీసీఈవో ఎన్.ప్రేమ్‌కరణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాసమూర్తి, సీనియర్ నాయకులు మోహన్‌రావు,రాష్ట్ర నాయకులు బట్టు గోపి, టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జె.శేఖర్ రెడ్డి, మినిస్టీరియల్ ఉదో య్యగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, ఎన్నికల అధికారులు జి.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రుచులు రెస్టారెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

*దేవరకొండ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:*



మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లెరుచులు రెస్టారెంట్‌ను మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసందైనా రుచుల కోసం పల్లె రుచులు రెస్టారెంట్ సందర్శించాలని కోరారు. నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, సంకు కొండల్ రెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు మాజీ సర్పంచ్ పాత్లావత్ పద్మదస్రు నాయక్, చింతపల్లి పుల్లయ్య, నాగవరం మహేష్, కశిరెడ్డి, రవీందర్‌రెడ్డి, జైహింద్ రెడ్డి, రేపని ఇద్దయ్య, వజిద్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరాం, వాడత్యా బాలు, బొడ్డుపల్లి శేఖర్, జనార్థన్‌రావు, బొడ్డుపల్లి అంతయ్య, మహేందర్, సాజిద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

*మద్దిరాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కలా అవిల్లమల్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్ననేమిల గ్రామానికి చెందిన పులుసు వెంకటేష్‌కి రూ.40వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి అండ్ ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రజలందరూ సీఎం రిలీఫ్‌ఫండ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబి ్బలి వెంకన్న, ఎండీ నజీర్ ఖాన్, జాటోత్ చెన్ను నాయక్, లకావత్ రాములు నాయక్, పాల్గొన్నారు.






## శ్రీ వెంకటరమణ హోల్ సేల్ జ్యువెల్లర్స్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండలో బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభం

కొంతమంది నచ్చక ఆపేశారు

ఎగ్జిబిషన్‌కు ఫోన్ చేసిన కస్టమర్లకు కృతజ్ఞతలు

దేవరకొండ ప్రజలకు సికింద్రాబాద్, కొత్తపేట హోల్‌సేల్ షాపుల్లో అవకాశం

సంస్థ ఎండి మనీష్ పలబట్ల, డైరెక్టర్ శివకుమార్




**దేవరకొండ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో శ్రీ వెంకటరమణ హోల్‌సేల్ జ్యువెల్లర్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న ప్రారంభం కానున్న బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్‌ను కొంతమందికి నచ్చక ఆపివేయడం బాధాకరమని ఆ సంస్థ ఎండి మనీష్ పలబట్ల, డైరెక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన వారు మాట్లాడారు. లాభం నేరుగా కస్టమర్లకు చేరాలనే ఉద్దేశంతో ఒక్కరోజు ఆఫర్‌తో బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్ ఏర్పాటుకు కస్టమర్లు ఫోన్ చేయడం సంతోషకరమన్నారు. వారిని నిరాశపర్చడం ఇష్టం లేక దసరా నవరాత్రుల సందర్భంగా కేవలం దేవరకొండ ప్రజల కొరకు అక్టోబర్ 3 నుండి 11 వరకు సికింద్రాబాద్, కొత్తపేటలో ఉన్న హోల్ సేల్ షాప్‌లలో ఇచ్చుటకు సంస్థ నిర్ణయించిందని తెలిపారు. కావున దేవరకొండ ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తున్నట్లు పిలుపునిచ్చారు. సంస్థకు సంబంధించిన కరపత్రాన్ని తీసుకొని షాపుకు వచ్చిన వారందరికీ ఒక ఫ్రీగిఫ్ట్ కూడా ఇస్తున్నట్లు వారు తెలిపారు. దేవరకొండ ప్రాంత ప్రజలు శ్రీ వెంకటరమణ హోల్‌సేల్ జ్యువెల్లర్స్ పట్ల తమ ప్రేమను చూపుతారని మద్దతును అందిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వాస వెంకటేశ్వర్లు, చిదెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాలి

-గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా చేయిచేయి కలుపుతూ ముందుకు సాగాలని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ ఆదివారం మాట్లాడారు. అంతేకాక రాజ్యాధికారమే ధ్యేయంగా రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల లక్ష్య సాధనకు ముందుకు రావాలని ఆకాక్షించారు.




# అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

బండ శ్రీశైలం

**మర్రిగూడ,29సెప్టెంబర్,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో సిపిఎం 9వ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రారంభ సూచికగా సిపిఎం నాయకులు నీలకంఠం యాదయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.ఇందుర్తి గ్రామంలో కొంతమందికి రుణమాఫీ అందలేదని వెంటనే అందరికీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గ్రామంలో డ్రైనేజి ,రోడ్లు ,తదితర మౌలిక వసతులపై సభలో తీర్మానం చేశారని, ప్రజా సమస్యలు పరిష్కరించేవిదంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఈ మహాసహభలో తీర్మానం చేశారని తెలపారు.కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఢిల్లీలో అనేకమార్లు దీక్షలు నిర్వహించినా ప్రభుత్వం ముందుకు రావడంలేదన్నారు.డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, పర్యావరణ,అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని,ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,మండల కమిటి సభ్యులు మైల సత్తయ్య,చెల్లం ముత్యాలు,ఏర్పుల దుర్గయ్య,నాయకులు గిరి,వెంకటయ్య,గడగోటి వెంకన్న,ఏరుకొండ రాఘవేంద్ర,ఊరుపక్క భిక్షం,జోగు సులోచన,తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్నది ....సాధించారు సెంటిమెంటును కాపాడుకున్నారు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*





నార్కట్‌పల్లి పట్టణ ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు చివరికి అనుకున్నది సాధించి సంతృప్తితో దసరాగుడి గద్దె నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు.విషయంలోకి వెళ్తే నార్కట్‌పల్లి అంటేనే వివాదాల గ్రామంగా పేరొందిన గ్రామంలో తాజాగా దసరాగుడి వివాదం చిలికి చిలికి గాలి వానలా పెద్దదయ్యింది.ఈ నేపధ్యంలో నిరాశ నిస్పృహలకు లోనయిన పట్టణ ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు పట్టువదలని విక్రమార్కులుగా పోరాటం చేసి చివరకు దుర్గాదేవి అనుగ్రహంతో అధికారులను మెప్పించి ఒప్పించి నిర్మాణం చేయడంలో సఫలీకృతం అయ్యారు.వివరాల్లోకి వస్తే ఇటీవలి రహదారి విస్తరణ పనులలో భాగంగా కూల్చివేయబడిన దసరాగుడి అరుగును తిరిగి నిర్మించడానికి గత రెండు రోజులుగా ప్రయత్నిస్తుండగా ఆర్‌టిసి అధికారులు దసర గుడి స్థలం రోడ్డు వెడల్పులో పోయిందని, ఉన్న భూమి తమదే నంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం గాలి వానలా రచ్చకెక్కింది.దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి నిర్మాణ పనులు చేపట్టనీయకపోవడంతో రెండు రోజులుగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.అనేక సంవత్సరాలుగా గ్రామానికి ఉన్న సెంటిమెంట్‌ను అడ్డుకోవడంతో గ్రామస్థులు , అదే విధంగా పార్టీలకతీతంగా నాయకులు ఏకమయ్యారు.అందరూ కలిసి దసరాగుడిని ఎట్టిపరిస్థితిలో నిర్మించాలన్న ధృడసంకల్పంతో తమదైన శైలిలో ప్రయత్నాలు చేయడం ప్రారంభించి సఫలీకృతం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత పురాణ కాలంనుండి కూడా దసరా రోజు దసరగుడి వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది కానీ గత సంవత్సరం ఇలా జరగపోవడంతో సెంటిమెంటుగా భావించిన ప్రజలు ఈ సారి ఎలాగైనా గద్దెను నిర్మించాలని పూనుకొని అనుకున్నది సాధించారు.ఇదే గెలుపు స్ఫూర్తితో అంగడి స్థలం విషయంలో కూడా చొరవ తీసుకుని మన మండలానికి చెందిన మంత్రి సహకారంతో అంగడి స్థలాన్ని కూడా సాధించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# చదువుతోనే మంచి భవిష్యత్తు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

విద్యలేని వాడు వింత పశువు అనే నానుడి ఏ నాటినుండో వాడుకలో ఉంది, ఇది ఎల్లవేళలా అందరికీ వర్తిస్తుందే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని రమాదేవి భారతీయ విద్యాభారతి విద్యామందిర్ హైదరాబాదు పాఠశాల డైరెక్టర్ చామల రమాదేవి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి నెల 4వ శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో నోబ్యాగ్‌డేని నిర్వహిస్తారు.కార్యక్రమంలో భాగంగా మండలం లోని నక్కలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఏర్పాటు చేసిన నోబ్యాగ్‌డే సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభలను వెలికితీయడానికి వినూత్నంగా కార్య క్రమాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమాలలో భాగంగా ఆమె విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్, స్పోర్ట్స్ డ్రస్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో ఏదైనా సాధించవచ్చని అదే లేకుంటే అజ్ఞానులుగా మిగిలిపోతారని అన్నారు.చదువు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ తన తండ్రి కి.శే.చామల వెంకట్ నసర్సింహ్మారెడ్డి పేరున అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత సంవత్సరం పాఠశాలకు 10



ల్యాప్‌టాప్‌లు కూడా అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు.తమకు తోచిన విధంగా ఏదోఒక సహాయం అందిస్తూనే ఉంటామని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సింగరి రాంమూర్తి, పిఆర్‌టియుటిజి జిల్లా అధ్యక్షుడు డా॥చిలుముల బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రవిబాబు, రేవతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువల ఆహారపదార్థాలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

మన వంటింట్లో లభించే అనేక చిరుధాన్యాలు, గింజలు వంటి వాటితో తమ ఇంట్లోనే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారపదార ఆథలను తయారు చేసుకోవచ్చని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు పాలు తీసుకుని శరీరంలో ఏర్పడే పౌష్టికాహారలోపాన్ని పూర్తి చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం చేయగలమని ఐసిడిఎస్ సిడిపిఓ అస్రా అంజుమ్ అన్నారు.శనివారం మండలంలోని అక్కెనపల్లి, నార్కట్‌పల్లి సెక్టార్ పరిధిలో పోషణ మాసోత్సవాలలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వివిధ మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు, పండ్లు , గుడ్లు వంటి పౌష్టికాహార వస్తువులను ప్రదర్శించి అందరికీ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సూపర్‌వైజర్లు అంజలి, సరిత, రెండు సెక్టార్ల అంగ్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



# నేడు ఉద్యోగు విరమణ అభినందన సభ

*మర్రిగూడ,29సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గత 14 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉపాధ్యాయులుగా విశేష సేవలు అందించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్ది మండల ,జిల్లా ,రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొంది అక్షరాస్యత ఉధ్యమంలో రాష్ట్ర గవర్నర్‌చే ప్రశంస పత్రం అందుకొని పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించి విద్యార్థుల,గ్రామస్తుల మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందుతున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.జనార్థన్ ఎస్ఎఫ్‌టి హెచ్ఎం శివన్నగూడలో ఈ నెల 30వ తేదీ (సోమవారం) స్థానిక ఎంపిపిఎస్ శివన్న గూడ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ,ఉపాధ్యాయ బృందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజంలో చెడు రుగ్మతలను పారద్రోలేందుకు ఇంపాక్ట్ కృషి చేయాలి

సిఐ రాజశేఖర్ రెడ్డి



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ప్రస్తుత సమాజంలో చెడు రుగ్మతలను పారద్రోలేందుకు ఇంపాక్ట్ ఫౌండేషన్ కృషి చేయాలని నల్లగొండ 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో జరిగిన ట్రైన్‌ది ట్రైనర్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ట్రైనర్ పూర్తి చేసుకున్న ట్రైనర్స్‌కు సర్టిఫికేట్స్ అందజేశారు.కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజియన్ డైరెక్టర్ సరిత, కోఆర్డినేటర్స్ గూడూరు అంజిరెడ్డి రవి కుమార్, ఉదయ్ , కవిత, సాయి, హర్షిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అంతే కాకుండా వీలైనంత వరకు ప్లాస్టిక వాడకాన్ని తగ్గించుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా ం ఆఫీసర్ ఎన్.అపర్ణ ,షేక్ సుల్తానాలు అన్నారు.శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ ఎన్ఎస్ఎస్ యునిట్ల విద్యార్థినులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు పరిసరా లపరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామంలో ప్లాస్టిక్ సేకరణ , మానవ హారం కార్యక్రమాలను చేపట్టారు.విద్యార్థినులు 150 కిలోల ప్లాస్టిక్‌ను సేకరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పవిత్ర వాణి కర్ష,అధ్యాపకుల బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.వారి సేవా ధృక్పథాన్ని పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయం

ముదిరెడ్డి సుధార్‌రెడ్డి



**కేతేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో సిపిఐఎం పార్టీ 15వ శాఖ మహాసభలు జరిగినవి ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ పాలనలో ఈ దేశ సంపద అయినటువంటి ఘనులు రైల్వేలు అడవులు చమురునిక్షేపాలు విమానయానం బ్యాంకింగ్ రంగం మొదలగు వాటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడతూ ఉన్నారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నటువంటి జిఎస్‌టి పన్నుల భారంతో దేశంలోని లక్షలాది పరిశ్రమలు మూతపడ్డాయి. దీనితో కోట్లాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయింది కనీస అవసరాలు అయినటు వంటి కూడు గుడ్డ ఉండటానికి ఇల్లు లేక ఇప్పటికి దేశంలోని ప్రజలు కోట్లాది మంది బాధపడుతూ ఉన్నారు. ఈ ప్రభుత్వం అను సరిస్తున్నటు వంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి కార్య కర్తలంతా నడుము కట్టి పనిచేయాలని ఈ మహాసభలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సిపిఐఎం పార్టీ కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, సీనియర్ నాయకులు లకపాక రాజు, గుండగాని భాగ్యమ్మ, సుంకరి సత్తయ్య, నీలం సైదులు, చెరుకు సత్తయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

# నిండు కుండలా వెలిమినేడు పెద్దచెరువు



నాయకుల ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పెద్దచెరువు నిండు కుండలా మారి అలుగు పారడంతో ఆగ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అలుగు పారే చెరువు నీటి వద్ద గంగమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు మాట్లాడుతూ గతంలో చెరువు పలుమార్లు నిండినా కూడా కట్టలు తెగిపోయి నీరు నిల్వలేదని, సుమారు 40ఏళ్ళ తర్వాత పెద్దచెరువు నిండి పొంగిపొర్లడంతో ఆయకట్టు రైతులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలుగు పై నుండి జాలువారే నీటి అందాలను తిలకించేందుకు గ్రామస్తులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, దేవాలయ మాజీ చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, రైబస మండల మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జినుకుల ప్రభాకర్ నాయకులు నాతి శ్రీనివాస్‌గౌడ్, పైళ్ళ రఘుమారెడ్డి, మర్రి నరసింహ, బైకానీ నరసింహ, గోలి ఆంజ నేయులు , దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, వరికుప్పల రవి, గుర్రం యాదయ్య, మంకాల భూపాల్, అరూరి నవీన్, బైకాని లింగస్వామి, ఏర్పుల సత్తయ్య, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే సతీమణి నివాళి





**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ నాయనమ్మ, సీనియర్ నాయకుడు నమ్ముల కిష్టయ్య మాతృమూర్తి నమ్ముల సత్తమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్ళి సత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జోగు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప గ్రామంలోని మృతుడి నివాసానికి పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుడి కుమారుడి యోగ క్షేమాలు, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, సీనియర్ నాయకుడు బండ అంజయ్య, పిఎసిఎస్ డైరక్టర్ దోర్నాల రామచంద్రయ్య, దేవాలయ చైర్మన్ బండ లింగస్వామి, మాజీ చైర్మన్లు కామాటి లింగయ్య, గోపగోని నర్సింహ, నాయకులు కాసర్ల నర్సింహ, బొడిగె బాలరాజు, అన్నెబోయిన రమేష్, బుస్సు శ్రీనివాస్, కుంభం భాషయ్య, మిద్దెల మధు, రెడపాక యాదయ్య, బడే రవి, జవాజి శేఖర్, రాచకొండ సత్తయ్య, జవాజి శేఖర్, రాచకొండ సత్తయ్య, జవాజి నర్సింహ, గోపగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం


**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన రాధారపు దశరథ తన పుట్టిన రోజు సందర్భంగా పట్టణ కేంద్రంలోని మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రతినిత్యం బడుగు బల హీన వర్గాల ప్రజలకు నిత్యం అన్నదానం చేస్తున్న సంస్థ ద్వారా తన పుట్టిన రోజున అన్నదానం చేయడం ఎంతో తృప్తికరంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మనం వ్యవస్థాపకులు దైద నాగరాజు, ముఖ్య అతిథిగా మండల మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, దామనూరి అశోక్, ఎమ్ఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.






# టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు సన్మానం

**కేతేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్ గౌడ్‌ని హైదరాబాద్‌లోని తమ నివాసంలో గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంగలి గోపిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించడం పట్ల గౌడ విద్యార్థి సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యంగలి గోపిగౌడ్ మాట్లాడుతూ మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజాన్ని తీసుకువస్తుందని ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం మరియు ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేకంగా యువతకు, వృత్తి వర్గాలకు ఆయన అందించే మార్గదర్శకత్వం వల్ల రాష్ట్రంలో కొత్త వాతావరణం నెలకొంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు దండెంపల్లి మనోజ్ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాజేష్, బత్తిని ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొని మహేష్ కుమార్‌గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

# పురుషోత్తంరెడ్డికి నివాళులర్పించిన వేముల పుష్ప

**నకిరేకల్ 29 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప. తదితరులు పాల్గొన్నారు.

# సుక్క ఆనంద్‌కు ఘననివాళులు

**కట్టంగూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి సుక్క ఆనందం అని టిపిసిసి నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మునకుంట్లలో జరిగిన సుక్క ఆనంద్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సుక్క ఆనంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సుక్క ఆనంద్ కుమారుడు హైద్రాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుక్క వెంకటేష్, స్థానికులు భాషపాక పిచ్చయ్య, ఊట్కూరి రామలింగయ్య, అంతటి నగేష్‌గౌడ్, కొంపెల్లి నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ పట్టణంలో నాకాబందీ

### -పాల్గొన్న సీఐ, ఎస్ఐలు

నల్లగొండ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):

జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఏపీఎస్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి ఆధ్వర్యంలో వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పట్టణ పరిధిలో వివిధ బృందాలతో యాంటి డ్రగ్ స్నిఫర్ డాగ్స్ టీంతో శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో నాకాబందీ ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, నెంబర్ ప్లేట్ లేని డాక్యుమెంట్ లేని వాహనాలను పట్టుబడి చేసి వారి బంధువుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇద్దరు సీఐలు, పలువురు పోలీస్ సిబ్బందితో 6 బృందాలుగా పట్టణంలో బహిరంగ మద్యపానం సేవిస్తున్న 33మందిని గుర్తించి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారిపై కేసులు నమోదు చేశారు. రాత్రి సమయాలలో ఇబ్బందులకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడంతో పాటు, నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై హల్‌చల్ చేస్తూ వారి వద్ద నుండి 39 బైక్‌లను స్వాధీనం చేసుకొని ఎంవీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. కొంతమంది అనుమానితులను గంజాయి టెస్ట్ కిట్ ద్వారా చెకప్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ సీఐ డానియల్ ఎస్ఐలు సందీప్ రెడ్డి, రాజు, సురేష్, సైదబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ సెంటర్‌కు ఆయాను నియమించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:




తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ 2లో ఆయా పోస్టును భర్తీ చేయాలని అంగన్వాడీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆయా చనిపోవడంతో అంగన్వాడీ కేంద్రంలో పోస్టు ఖాళీగానే ఉందని అన్నారు. పిల్లలకు ఆయా లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలు 60 మంది ఉన్నారని, ప్రీ స్కూల్ పిల్లలు 20 మంది ఉన్నారని, తల్లులకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడానికి, అంగన్వాడీ సెంటర్‌లో అన్ని పనులు అంగన్వాడీ టీచర్ ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, ఐసీడీఎస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ కేంద్రాని ఆయాను నియమించాలని కోరారు.

# గుంతలమయంగా మారిన బైపాస్ రహదారి

### - ఎక్కడ చూసినా గుంతలమయం
### - భారీ వాహనాలతో దెబ్బతిన్న రహదారి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని కోదాడ రహదారి నుండి మేళ్లచెరువుకు వెళ్లే బైపాస్ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు 2 కిలోమీటర్ల వరకు ఉన్న ఈ రహదారిలో అనేకచోట్ల రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలతోపాటు పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో వస్తున్న సిమెంట్ లారీల వల్ల రోడ్డు మొత్తం గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. రాత్రివేళ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు గుంతలు కనిపించక రోడ్డు ప్రమాదాల బారిన పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ రహదారి గుండానే మేళ్లచెరువు, మఠంపల్లి తదితర ప్రాంతాలనుంచి వచ్చే సిమెంట్ లారీలు హెవీ లోడ్ కారణంగా వస్తుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతుంది. ఈ రహదారిలో గుంతల వల్ల వ్యవసాయదారులు తెచ్చే ఎరువులు, ధాన్యం ట్రాక్టర్లు గుంతల్లో దిగబడి వాహనాలు దెబ్బతిని రోడ్డుపై నిలిచిపోయి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఈ ప్రాంతం నుంచి కోదాడ, మేళ్లచెరువు, చింతలపాలెం, పులిచింతల ప్రాజెక్ట్ వైపు వెళ్లాలంటే రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ ఉన్న గుంతల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రహదారి గుండా ప్రముఖ దేవాలయం ఎర్రవరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు అనేక ప్రాంతాల నుంచి వస్తూ పోతుండటంతో గుంతల రహదారి కారణంగా ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా రహదారికి నిధులు విడుదల చేసి పూర్తి స్థాయిలో పునర్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



## గోవిజ్ఞాన పుస్తకాల పంపిణీ, పరీక్షల నిర్వహణ

రాజాపేట ప్రభాతవార్త:



రఘునాథపురం పదవ తరగతి విద్యార్థులకు గోవిజ్ఞాన పుస్తకాల పంపిణీ చేసి పరీక్ష నిర్వహించారు. 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా(ఆర్ఎస్ఎస్) విభాగ్ కోశాధికారి (వ్యవస్థ ప్రముఖ్) కమటం రమేష్ మాట్లాడుతూ.. ఆవు సర్వరోగ నివారిని, గోవులో సకల దేవతలు కొలువుంటారని, తల్లి తర్వాత తల్లి లాంటి ఆవు పాలు ఆరోగ్య ప్రాధాయిని అని అన్నారు. తెలంగాణ ప్రాంతము గో సేవా విభాగం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, మొదట మండల స్థాయిలో, తర్వాత జిల్లా స్థాయిలో, ఆ తర్వాత ప్రాంత స్థాయిలో బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.

# గ్రంథాలయ నూతన భవనానికి మోక్షమెప్పుడో..

### ఉద్యోగార్థుల గోడు అధికారులకు పట్టదా..
### ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఏర్పాటు

మోతె,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శాశ్వత భవనం లేకపోవడంతో ఉద్యోగార్థులకు ఇబ్బందిగా మారింది.సొంత భవనం శిథిలమై కురుస్తుండటంతో గత సంవత్సరంనుండి పంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా గ్రంథాలయం ఏర్పాటు చేయడంతో ఉద్యోగార్థులకు సమస్యగా మారింది.రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడంతో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.గ్రంథాలయాలను విజ్ఞానాన్ని పంచే ఆధునిక దేవాలయాలుగా అభివర్ణిస్తారు.కానీ నేడు అది నిరుద్యోగ అభ్యర్థులు ,విద్యార్థులకు ఉపయోగంలో లేని పరిస్థితి.వారు ఫలితం పొందలేకపోవడంతోపాటు ఉన్నత భవిష్యత్తును కోల్పోతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాల క్రితం పాత పోలీస్ స్టేషన్‌లో అప్పటి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు అదే శిథిల భవనంలో కొనసాగింది.ఎప్పుడు పెచ్చులూడి పడతాయో తెలియని పరిస్థితి.దీంతో సంవత్సరం క్రితం తాత్కాలికంగా పంచాయతీ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు.కాగా గ్రంథాలయం , మరోపక్క పంచాయతీ కార్యాలయాలు నడుస్తున్నాయి.ఎప్పటినుంచో గ్రంథాలయ భవనాన్ని చేపట్టాలని కోరుతున్నా నిర్మాణానికి మాత్రం అడుగులు ముందుకు పడటం లేదు.




### ఏళ్లుగా శిథిల భవనంలోనే:

పోలీస్ స్టేషన్‌కు కొత్త భవనం నిర్మించడంతో పాత భవనాన్ని ఖాళీ చేశారు. అక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేసిన దాదాపు కొన్ని ఏళ్లు అవుతోంది.కనీసం 30 మందికూడా కూర్చోలేని దుస్థితి.అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప విద్యార్థులకు , ఉద్యోగార్థులకు జ్ఞానాన్ని పెంపొందించే గ్రంథాలయంపై శ్రద్ధ చూపకపోవడం శోచనీయం.తాత్కాలిక పంచాయతీ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడంతో అక్కడికి వెళ్లి చదువుకోవాలని అనుకున్నా సరైన సౌకర్యాలు లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.ఖర్చు చేస్తూ పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వారు




ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ఖర్చుతోపాటు విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

### వచ్చిన నిధులు వెనక్కి:

గ్రంథాలయ భవన నిర్మాణానికి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు అయినట్లు తెలిసింది.దానికి టెండర్లు కాకపోవడంతో నిర్మాణ పనులకు మోక్షం లభించలేదు.ఎన్నికలు రావడం ,ప్రభుత్వం మారడంతో వచ్చిన నిధులు వెనక్కి వెళ్లిపోయినట్లు సమాచారం.దీంతో గ్రంథాలయ భవన నిర్మాణం మళ్లీ కలేనా అన్న సందిగ్ధం నెలకొన్నది.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### గ్రంథాలయ భవనం నిర్మించాలి: విప్లవరాజ్ ,మోతె

ఒక పక్క గ్రంథాలయం మరోపక్క పంచాయతీ కార్యాలయం అందులోనే కొనసాగుతుండటంతో సరైన స్థలం లేక అవస్థలు పడుతున్నాం.నూతన భవనం నిర్మించి అందులో నోటిఫికేషన్‌లకు సంబంధించిన పుస్తకాలన్ని అందుబాటులో ఉంచాలి.దీనిపై పాలకులు ,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు దర్పణం బతుకమ్మ

## - అక్టోబర్ 2 నుండి బతుకమ్మ సంబరాలు ప్రారంభం

నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల స ంస్కృతి సా ంప్రదాయాలకు దర్పణం బతుకమ్మ, తెలంగాణ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునేది బతుకమ్మ పండుగ. ఈ పండుగ వచ్చిందంటే మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. అమావాస్యనాడు ఎంగిలిపువ్వ ్వతో మొదలుపెట్టి అష్టమి నాడు సద్దుల బతుకమ్మ చివరిరోజు గౌరమ్మను సాగనంపుతారు. బతుకమ్మ పండుగలో మహిళలు పాడే పాటల్లో సాహిత్యపు విలువలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ తొమ్మిది రోజుల్లో మొదటిరోజు పప్పు, బెల్లం, 2వ రోజు పాలకాయలు, 3వ రోజు ముద్దలు, 4వ రోజు నాన బియ్యం , 5వ రోజు అట్లు, 6వ రోజు అరిసెలు, 7వ రోజు 7 వంటకాలు, 8వ రోజు 8 రకాల వంటకాలు చేస్తారు. 9వ రోజు చివరిరోజు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. ఈరోజు వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు ఇచ్చుకుంటున్న వాయనం, పుచ్చుకుంటున్న వాయనం అంటూ గీతాలాపన చేస్తారు. బతుకమ్మను రంగు రంగుల పూలతో అలంకరించి మద్యలో గౌరమ్మను పెడతారు. వరుస క్రమంలో అమర్చిన బతు కమ్మల చుట్టూ మహిళలు చేరి చుట్టూ ప్రదర్శన చేస్తూ చప ్పట్లతో పాటలు పాడుతారు. చివరకు మంగళహారతులు ఇచ్చి బతుకమ ్మను పేర్చిన పళ్లాలను నీటిలోకి వదిలి పెడుతూ పోయిరా గౌరమ్మ పోయి రావమ్మ అంటూ పాడుతారు. బతుకమ్మ ప్రాముఖ్యత...చారిత్రక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గల బతుకమ ్మ పండుగపై పలు రకాల అభిప్రాయాలు వెల్లడవుతునా ్నయి. ఈ పండుగను కొని ్నచోట్ల 7 రోజులు, మరికొన్నిచోట్ల 9, 11 రోజులపాటు జరుపుతారు. నల్లగొండ పరిసర ప్రాంతాలలో 16వ శతాబ ్దంలో ఈ పండుగకు అంకురార్పణ జరిగిందని పూర్వీకులు చెపుతారు. బొబ్బిలి రాజుల కాలం నుండి అప్పటి క్షుద్ర దేవత అయిన బతుకమ్మని కొలుస్తారని పూర్వీకుల అభిప్రాయం. ఆనాడు ఇర ువర్గాల రాజుల మద్య జరిగిన యు ద్ధంలో బొబ్బిలి వంశీకులంతా వీర మరణం పొందగా కేవలం పారాయుడు మాత్రమే మిగిలాడని, దీంతో సంతృప్తి చెందిన ఆ వంశ ఆడప డుచులు పాపారాయుడి భార్యను నిండు పసుపు కుంకుమలతో నిత్యం ముత్తయిదువుగా వర్ధిల్లాలని కోరుతూ బతుకమ్మకు పూజలు జరిపారని పూర్వీకుల కథనం, అందువల్ల అప్పటి నుండి మహిళలు తమ మాంగల్యబలం పెంచుకోవాలని తపనతో ఆ దేవతను పూజలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఈ పండుగను ఆధ్యాత్మికంగా పరిశీలిస్తే చక్కనికథ వెల్లడవుతుంది. పండుగ ప్రారంభ దినానికి 8 రోజుల ముందే విఘ్నేశ్వరుని పూజిస్తారని అందువల్ల అది శివుని సతీమణులైన పార్వతి గంగలకు సంబంధించినదిగా కొందరి నమ్మకం. పార్వతి దేవి పువ్వుల పసుపు కుంకుమలను పూజలు జరిపి వాటిని ఎక్కడ ఉంచాలని ఆలోచిస్తుండగా గంగాదేవి అన్నింటిని తీసుకొని తనలో విలీనం చేస్తుందని అందువల్ల అదే పద్ధతిలో ఇప్పటికీ పసుపు కుంకుమలకు పూజలు జరుపుతారని పేర్కొంటున్నారు.



# ఎన్నికల హామీలను అమలు చేయాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ సిపిఎం పార్టీ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలు అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కొంత వరకు అమలయ్యావి కానీ నేటికి రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని అన్నారు. తెలంగాణ వచ్చిన నాటి నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తారని గత ప్రభుత్వాని ్న నమ్ముకున్న పేదలందరు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నమ్మకంతో గెలిపించారని, కాంగ్రెస్‌ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇందిరమ్మ గృహాల కోసం ఎదురు చూస్తున్న వారందరికీ వెంటనే రూ.5 లక్షలు ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు కొదమగుండ్ల నగేష్, సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ ్య, నీలా రామ్మూర్తి, అనెగంటిమీనయ్య, ఎస్‌కె.హఫీజ్, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేవూరు ప్రభుత్వపాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ

మేళ్లచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని రేవూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులకు స్థానిక దాత గాయం జనార్దన్‌రెడ్డి ఫ్యాన్లను బహుకరించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఫాతిమబేగం, గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు ఉపాధ్యాయులు, కోర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్యనమస్కారాలు, అభిషేకములు, హారతులు దై వనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచారు ్యలు, జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం,స్వ ర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్ధిక సహాయం అందజేత

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:

హాలియా మున్సిపాలిటీ 1వ వార్డు ఇబ్రహీంపేటకు చెందిన అనుముల రాములు భార్య లింగమ్మ యాక్సిడెంట్‌లో చనిపోయిన లింగమ్మ కుటుంబానికి మున్సిపాలిటీ కమీషనర్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి 5వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి పిల్లలను ధైర్యంగా ఉండవల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండీ అక్బర్‌ఖాన్, ఎండీ అంజాద్‌ఖాన్, ఎండి సులేమాన్, బెజవాడ చిరంజీవి, నాదెండ్ల నరేష్, అలీనగర్ ప్రచార కార్యదర్శి జడల రాజలింగం పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ కు పిత్ృవియోగం

ప్రభాతవార్త, సూర్యాపేట :

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి పిత్ృవియోగం కలిగింది. ఆయన తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారము హైదరాబాదులో మృతి చెందారు. పురుషోత్తం రెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. మృతుడి పార్థివ దేవహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోదాడ, హుజుర్‌నగర్ తదితర నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్ తరలి వెళ్లారు. అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# పురుషోత్తంరెడ్డి మృతి పట్ల సంతాపం

తిరుమలగిరి 29 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి(89) మృతి పట్ల తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, బోయినపెల్లి కిషన్, చెరుకు సోమయ్య, పులిమామిడి యాదగిరి, బోనాసి పరుశరాములు, ఆగయ్య, పయ్యంల రమేష్, బేతు ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో జన్మించి 1983లో హైదరబాద్‌కు వెళ్లి పిహెచ్‌ఎల్‌లో ఉద్యోగం చేశారు. పురుషోత్తంరెడ్డి ఉష దంపతులకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటికి తాటిపాముల ప్రజలతో అనుబంధం వీరి కుటుంబానికి ఉంది. పురుషోత్తంరెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. ఆయన కుటుంబంతో అనుబంధం ఉన్న ఆనాటి పెద్ద మనుషులు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

# మంత్రి ఉత్తమ్‌కు పిత్ృ వియోగం పట్ల సంతాపం

నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిత్ృ వియోగం పట్ల సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుమాశెట్టి అనంతరాములు సంతాపం తెలిపారు. ఆయన ఆదివారం ఆమెరికా నుండి ఫోన్‌లో మాట్లాడుతూ ఉత్తమ్ తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఒకగొప్ప రాజకీయ నాయకునిగా, మంత్రిగా తీర్చిదిద్దిన ధన్యులని అనంత రాములు అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబానికి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించిందని తెలిపారు. పురుషోత్తమ్‌రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

నేరేడుచర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ ఉత్స వ మూర్తుల ఊరేగింపు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రముఖవ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో ఆలయం నిర్మించి విగ్రహాల ప్రతిష్ట 41 రోజులు పూర్తయిన సందర్బంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు మహా పడిపూజ నిర్వహించి నేడు అయ్యప్పస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై మేళ తాళాలతో, బాణసంచాలతో స్థానిక వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గురుస్వామి, చిన్నపల్లి శ్రీనివాస్, యాదవ సురేష్, కిషోర్, దుర్గారావు, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, ఐల శ్రీను, శావయ్య, నారపురాజు రాము, చందా కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*

ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులుగా నిలుస్తారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్ సన్మాన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని, ఆ దిశగా ఉత్తమ సేవలు అందించిన కృష్ణకాంత్ అభినందనీయుడన్నారు. అనంతరం కృష్ణకాంత్‌నాయక్‌ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నూతనంగా మండల విద్యాధికారులుగా బాధ్యతలు



తీసుకున్న మండల విద్యాధికారులకు, జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు సైదులునాయక్ తిరుపతినాయక్, బాలాజీనాయక్, బాలునాయక్, రవినాయక్, లక్ష్మణ్, లావూరి వెంకన్న, వరలక్ష్మి, ధర్మానా యక్,వెం కట్రామ్‌నాయక్, శ్రీను, తావుర్యా, సీతారాం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

# ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగియుండాలి

## డాక్టర్ రాజు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*



ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగియుండాలని డాక్టర్ జాడి రాజు అన్నారు. జనవిజ్ఞానవేదిక కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలోవిద్యార్థినిలకు సాధారణంగా వచ్చే రోగులు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కమిటి సభ్యులుకోల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాదూరి రమణారెడ్డిలు మాట్లాడుతూ భూమిలో కరగని ప్లాస్టిక్ వినియోగించరాదని, ప్లాస్టిక్ కలుషిత నీరు, ఆహారం వల్ల క్యాన్సర్‌వంటి ప్రాణాంతక వ్యాధులు సక్రమించే అవకాశం ఉందన్నారు. జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్‌ప్రచార సంస్థ అని, నమ్మకాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, కేవలం మూఢనమ్మకాలకు వ్యతిరేకం, వాటి కారణాలు వివరించడం కోసం కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి విలియం, 250మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శంకర్‌నాయక్

*వేములపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*



మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట మల్లయ్య గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ మల్లయ్య పార్థి వదేహం పై పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూమృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఎస్‌సిసెల్ జిల్లా వైస్‌చైర్మన్ పుట్టల శ్రీనివాస్, కాంగ్రెస్‌గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, మాజీ సర్పంచ్ నాగవెల్లి మధులున్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి

**-ఖాళీగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి: దశరథనాయక్**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*

ఉపాధ్యాయుల సర్దుపాటు కోసం విద్యాశాఖ తీసుకొచ్చిన అసంబద్ధ జీవో 25ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అధికారులుజీవో సవరణ చేసి అమలు పర్చాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో మూతపడ్డాయని ముఖ్యమంత్రి సూచించిన మేరకు అన్ని మారుమూల గ్రామాల్లోపాఠశాలలు నడిచేందుకు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. తద్వారా ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయని విద్యార్థుల సంఖ్య పాఠశాలలో పెరిగే అవకాశం ఉందన్నారు. అదే విధంగా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 620 ఎంఇఓ పోస్టులు, 48 డిప్యూటీ ఈవో పోస్టులు, 1300 డైట్, బిఈడి కళాశాల అధ్యాపక పోస్టులు, 1600 జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులు పధోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. విద్యాకమిషన్ చైర్మన్‌గా నియామకమైన ఐన ఆకునూరి మురళీ విద్యాశాఖ బలోపేతం, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, లాలు, శ్రీను, నెహ్రు, మక్లా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి దీప్లానాయక్ మృతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన భాణావత్ దీప్లానాయక్(76) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందినట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సిపిఎం పార్టీలో గ్రామశాఖ అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అతనికి భార్య, ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. దీప్లానాయక్ మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# కరాటేతో ఆత్మ రక్షణ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*



కరాటే శిక్షణ ఆత్మరక్షణకు దోహదపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి కరాటేపోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా శారీరక మానసికంగా దృఢంగాఉండొచ్చు అన్నారు. ప్రధానంగా బాలికలకు శిక్షణ ఎంతో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులకు కరాటే శిక్షణలు ఇవ్వడంతో పాటుజాతీయస్థాయి కరాటే పోటీలు మిర్యాలగూడలో నిర్వహించడం పట్ల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాత గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అందని పెన్షన్ డబ్బులు

## మండల కార్యదర్శి శశిధర్‌రెడ్డి

*వేములపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)*



అసరా పెన్షన్ పంపిణీదారులు చిల్లర దోపిడి చేస్తుండడంతో లబ్దిదారులకు పెన్షన్ డబ్బులు పూర్తిస్థాయిలో అందడం లేదనివేములపల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్దాప్య పెన్షన్ రూ.2016, వికలాంగుల పెన్షన్ రూ.4016లు ఇస్తుందని, కాని పెన్షన్ పంపిణీదారులు చిల్లర లేవనే సాకుతూ రూ.16లు ఇవ్వడం లేదని ఆరోపించారు. నడవలేని పరిస్థితిలో ఉన్న వారి ఇంటికిదగ్గరికి వెళ్లి పెన్షన్ ఇస్తే రూ.50లు అదనంగా తీసుకుంటున్నారన్నారు. వేములపల్లి మండలంలో కాకుండా రాష్ట్రమంతా ఇదే పరిస్థితినెలకొందని, అటూ ప్రభుత్వానికి ఇటు లబ్దిదారునికి అందకుండా మధ్యవారు తింటున్నారన్నారు. ప్రజాధనం వృధా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్‌ఎంపిపి పాదూరు గోవర్ధన, మోసాల రాంబాబు, వెంకన్న, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు బీర్ల ఐలయ్య సంతాపం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండల కేంద్రంలో జడల చంద్రశేఖర్ గౌడ్, కుర్రారం గ్రామ సింగల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి తల్లి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జూకంటి ఐలయ్య కుటుంబాలను ప్రభుత్వ విఫ్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, పాండవుల బసవరాజు, గౌర బక్కయ్య, నమిల కేదార్ గౌడ్, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నూతనకల్,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):

స్నేహమనేది ఒ మధురమైన జ్ఞాపకమని , మరచినా మరపురానిదని నాగార్జున పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల 1998-99 విద్యాసంస్థరానికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారితోపాటు పలువురు నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మనుషులు వీడి దశాబ్దాలు గడిచినా మనస్సులు కలవాలని ఏర్పాటు చేసుకునే సమ్మేళనమే ఆత్మీయ సమ్మేళనం అని అభిప్రాయపడ్డారు. ఎన్నెన్నో జ్ఞాపకాలు , సరదాలు,సంతోషాలు చిలిపి పనులు, కలహాలు కలయికనే ఈ ఆత్మీయ సమ్మేళనంలో భాగమని అన్నారు.నేడు మనం ఎక్కడ ఉన్నా పూర్వాన్ని మరచిపోలేమని,బాల్యం అనేది ఒ మధురానుభూతిని మిగుల్చుతుందని గుర్తు చేశారు.అయినప్పటికీ నేడు మనమంతా ఈ వ్యవస్థలో నిలదొక్కుకున్నామంటే నాడు ఏర్పడ్డ విద్యావ్యవస్థయే ముఖ్యమన్నారు.



వ్యక్తులు మారుతూ ఉంటారు కానీ వ్యవస్థలను మార్చలేమని ,అందుకు మనమంతా వాటినే నమ్ముకొని ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా మున్ముందు ఎవరికీ ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమస్యలు తలెత్తితే ఇంతే దృఢ సంకల్పంతో పరిష్కారం చూపేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలని పూర్వ విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులు బొక్క వీరారెడ్డి,ఎం.దీన్‌దయాళ్‌రెడ్డి,ఎం.సోమిరెడ్డి, మంజుల,లింగయ్య, వెంకట్‌రెడ్డి,శ్యామ్,శరత్‌లు హాజరుకాగా, విద్యార్థులు ఉపేందర్‌రెడ్డి,దేవేందర్,రాజశేఖర్, చంద్రయ్య, లక్ష్మణ్,ఉ మ,కవిత ,తది తరు లు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కమ్యూనిస్టులదే

### ...మట్టిపల్లి సైదులు

మోతె,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):

ప్రజా పోరాటం రథసారథి సిపిఎం అని ,భవిష్యత్‌లో రానున్న కాలమంతా కమ్యూనిస్టులదేనని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. ఆదివారం మోతె మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రామ్మోహన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం ,ప్రజా సంఘాల్లో 5 కుటుంబాలు చేరాయి.వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలంలో సిపిఎ ఎం నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషదాయకం అని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పోరాటాలకు వ్యతిరేకంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారిలో మోతె గ్రామానికి చెందిన కోరడల



కృష్ణ,మేకల ఉపేందర్, అండం వెంకటేశ్వర్లు, నాగయ్యగూడెం గ్రామానికి చెందిన బొర్రాజు వెంకన్న, శ్రీనులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు చర్లపల్లి మల్లయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం,సిపిఎం మండల నాయకులు ఎల్లబోయిన రామ్మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

రాజాపేట (ప్రభాతవార్త):




రాజాపేట మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు నాగారం రేణుక ఆధ్వర్యంలో మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండలంలో భారీగా మహిళలతో సభ్యత్వ నమోదు చేపిస్తానని స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ముందుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు చేస్తున్న సంక్షేమ పథకాలను మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రతి గడపకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మన మహిళా నాయకులపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నమిలే నర్సమ్మ, ఉపేంద్ర, విజయ భాయ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు ఆకిరెడ్డి ఉమా, అన్ని గ్రామాల మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):



జమ్మికుంట మండలం మడిపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఒల్లాల రాజ భాస్కర్ ను గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒల్లాల రాజభాస్కర్, ఉపాధ్యక్షులుగా నాగపూరి కిరణ్, డైరెక్టర్లుగా ల్యాదల్ల కృష్ణమూర్తి, నేరెళ్ల కృష్ణమూర్తి, ఉమ్మగాని సారంగం, మాచర్ల సదానందం, బోనగాని శ్రీనివాస్, నాగపూరి తిరుపతి, పంజాల మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా అధ్యక్షుడు ఒల్లాల రాజభాస్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో గీతా కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 1986 - 87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులైన మాధవ రెడ్డి, సత్తయ్య, సూర్యోజు వెంకట్రాజం శాలువాలతో సన్మానించారు.




## పట్టుదలతో ఏఈఈ ఉద్యోగం సాధించిన ఏఈవో గోపి

పెన్‌పహాడ్,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గరిడేపల్ల మండలం కుతుబ్‌షాపురం గ్రామానికి చెందిన కారింగుల గోపి మండలంలోని ధూపహాడ్ రైతు వేదిక క్లస్టర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తుంగా ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫలితాల్లో పట్టుదలతో చదివి ఏఈఈ ఉద్యోగానికి రాజీనామా చేసి చౌట ప్పల్‌లో ఈ నెల 27న ఏఈఈ ఉద్యోగంలో చేరారు. ఏఈఈ ఉద్యోగం సాధించిన గోపి మాట్లాడుతూ 2018 నుండి ఆరున్నర ఏండ్లు ధూపహాడ్ రైతువేదిక క్లస్టర్‌లో ఏఈవోగా పని చేయడం తన అదృష్టమని , ఆరేళ్లలో తనకు రైతులతో అనుబంధాన్ని పంచుకున్నారు.రైతు సమాచార సమగ్ర సర్వే,భూసార పరీక్ష, రైతుబంధు, రైతుబీమా, పిఎం కిసాన్ పంటల నమోదు తదితర సంక్షేమ పథకాల అమలులో తనకు సహకరించిన ధూపహాడ్ క్లస్టర్ రైతులకు ,ప్రజలకు ,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు అభ్యుదయ రైతులకు ,రైతు బంధు సమితి కోఆర్డినేటర్‌లకు ,ఎరువుల డీలర్లకు సొసైటీ సభ్యులు,తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా చేరిన ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని ,మరెన్నో అత్యున్నత స్థాయికి ఎదగాలని క్లస్టర్ రైతులు ఆకాక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన భయ్యా గురువయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సూచన మేరకు ఆదివారం మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిర్మల్‌రావు పరామర్శించి,మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఒక్క క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో తూముల వెంకటేశ్వర్‌రావు,బయ్యా లింగయ్య,గాజుల ఉపేందర్,బొడ్డు వెంకన్న,గాజుల ఆంధ్రయ్య, బొర్రా వెంకటేశ్వర్లు, ప్రవీణ్, గంగయ్య, విజయ్, సంకి పాంచి,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

శంకరపట్నం, (ప్రభాత వార్త):

శంకరపట్నం మండలంలోని శ్రీ లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. శంకరపట్నం మండల నూతన అధ్యక్షుడిగా ఎల్కపల్లి సుధీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ ప్రకటిస్తూ నియామక పత్రాన్ని చేతుల మీదుగా సుధీర్ కు అందించారు. మండల గౌరవ అధ్యక్షులుగా బొంగోని అభిలాష్ గౌడ్, ఎల్కపల్లి మధుకర్, ఉపాధ్యక్షులు బామల్లపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి గరిగ రంజీత్ కుమార్, సహాయ కార్యదర్శులుగా దేవునూరి మల్లేష్, కోశాధికారి కనకం మహేష్, కార్యవర్గ సభ్యులు గొర్ల అనిల్, ఎల్కపల్లి కళ్యాణ్ లను ఏకగ్రీవంగా నియమించారు.ఆ్యారి మండల నూతన అధ్యక్షుడిగా ఎల్కపల్లి సుధీర్ ను ఎన్నుకున్నందుకు సంఘం బలోపేతానికి, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీల ఐక్యత కు తోడ్పడుతానని కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాధికారం కోసం బలహీన వర్గాలు ఉద్యమించాలి

గుండాల ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిరావు పూలే, మహాత్మ సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పూలే విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తుల ఆశయాలను భావితరాలకు వివరించేందుకు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని నిర్మాణ కమిటీ బాధ్యతలను తీసుకున్నారు. ఇందులో నిర్మాణ కమిటీ చైర్మన్ గానల్ల సోమల్లయ్య, కన్వీనర్ ఈరసరపు యాదగిరి గౌడ్‌తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి, నిర్వాహణ కమిటీసభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, కుసుమని హరిచంద్ర, సూదగాని రామచంద్రయ్య గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, చిందం ప్రకాష్, నల్ల సుభాష్, దేవనబోయిన లింగయ్య, పొడిచేటి వెంకన్న, కొడవర్తి భాస్కర్, మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, మాదరబోయిన శ్రీనివాస్, జంపాల కొమురయ్య, గడ్డమీది మహోదయ, వల్లందాసు ప్రభాకర్, దేవనబోయిన ఐలయ్య, మజ్జిగ రమేష్, అన్నెపర్తి యాదగిరి, అంబాదాస్, విజయ్ కుమార్, కొండల్ రావు, చిప్పలపల్లి సోమన్న, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పట్టాలిచ్చిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లికి చెందిన 700 సర్వే నెంబర్లో ప్రభుత్వం 105 మంది ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చారు. ప్లాట్లుగా మార్చి ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడంతో పట్టాలు పొందిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తారకరామ నగర్ 12వ శాఖ మహా సభ కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కాలేదని, కాలేనిపై పాలకుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని, ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, సభ్యులు మామిడి భారతమ్మ, వల్దాస్ జంగమ్మ, మద్దెబోయిన సుందరయ్య, తూర్పుంటి నరసమ్మ, బండారి నవనీత పాల్గొన్నారు.

## సంగ్య తండాలో మద్యపాన నిషేధం చేసిన తండా వాసులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని సంగ్య తండా ప్రజలు ఆదివారం నుండి మద్యపాన నిషేధం చేస్తున్నట్లు తీర్మానం చేశారు. తండాలో మద్యం అమ్మరాదని, మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనుకబడి పోతున్నారని, ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో చిందర బంధమవుతున్నాయని, మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడశాల్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన తండా ప్రజలు ఇలాంటి పరిస్థితి మరొక ఇంటికి రావద్దని తండాలో సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు వారి సహకారంతో తండాలో యువకులు, ప్రజల సమక్షంలో బహిరంగంగా ర్యాలీ నిర్వహించారు. తండాలోని బెల్టు షాపులకు సూచనలు అందజేశారు. ఈ నిర్ణయాన్ని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలకు అర్హులు అవుతారని, మద్యం అమ్మినచో లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీన్మార్ మల్లన్న

**-రెడ్డిజాతినిఅవమానించడంఎమ్మెల్సీకిసబబు కాదు-ఈడబ్ల్యూఎస్ పథకంపై తప్పుగామాట్లాడడంపై కోర్టునుఆశ్రయిస్తాం -రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ-రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డిస్పష్టీకరణ**

రాజాపేట ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడుతూ.. రెడ్డి జాతిని అవమాన పరుస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే విధానాలపై రెడ్డి జేఏసీ ఏర్పాటు చేసి త్వరలో కోర్టును ఆశ్రయిస్తామని రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డి స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ వివిధ పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం రెడ్డి కులాల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొనసాగుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే విషయాన్ని సోమిరెడ్డి గుర్తు చేశారు. రెడ్డి ఓట్లు, నాయకుల సహకారంతో గెలిచినర ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు. రెడ్లకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# జర్నలిస్టులకు అండగా.. ప్రెస్ క్లబ్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు దండు కృష్ణ, సురుపంగ కుమార్‌లను కలిసి ఆదివారం యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ సొసైటీ నుండి ఒక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధ మల్ల రాజు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న సభ్యులను ఆదుకోవడానికి ప్రెస్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆరే కుమార్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కూరెళ్ళ మల్లేశం చారి, లక్ష్మీనారాయణ చారి, భువనగిరి కిషన్, షానూర్ బాబా, నిమ్మల సురేష్ గౌడ్, గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం లాప్ప నాయక్ తండ గ్రామ పంచాయతీలో నరేంద్ర మోదీ పరిపాలన పథకాలకు ఆకర్షితులై యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దీరావత్ మాంగ్య నాయక్, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దీరావత్ మోతీలాల్ నాయక్ బీజేపీ పార్టీలో చేరినట్లు బీజేపీ శ్రేణులు తెలిపారు.

## ఎంఈఓ చంద రమేష్‌కు డిసిఈఓపీ బుస్స రమేష్ సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్‌ను శనివారం డీసీఈబీ అధికారి బుస్స రమేష్ సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తదితరులు ఉన్నారు. శాలువా పూలమాలతో బుస్స రమేష్ సత్కరించారు.



# గుర్రం జాషువా తెలుగు భాషలో గొప్ప దళిత పండితుడు



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

గుర్రం జాషువా తెలుగు భాషలో గొప్ప దళిత పండితుడని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి అన్నారు. గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో ఆదివారం నవయుగ కవి చక్రవర్తి జాషువా కమిటి నిర్వాహకులు కస్తాల శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కొని ్న కులాలను అంటరానివిగా భావిస్తున్న కాలంలో అనేక కష్టాలకు ఓర్చి మంచి పండితుడిగా, అభ్యుదయ కవిగా సమాజంలోని రుగ్మతలను తన కవిత్వంతో రచనల తో సమాజానికి అందించిన వ్యక్తి అన్నారు. గబి్బలం, ఫిరదౌసి, కాందిశీకుడువంటి గొప్ప రచనలు చేసి ఎంతో మంది ప్రశంసలను పొందిన కవి అన్నారు. సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకంలో ఆయన రచించిన ఎన్నో పద్యాలు చేర్చబడ్డాయన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని, ఆయన చూపిన బాటలో దళిత సాహిత్యం ఇంకా ముందుకు వెళ్లాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు మాతంగి ప్రభాకర్‌రావు, నందిపాటి సైదులు, ఎడవెల్లి వీరబాబు, మెరిగ అశోక్, నాగేశ్వరరావు, చెడపంగు గురవయ్య, కస్తాల సైదులు, రెడపంగు రాము, రా మకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి




ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభలలో భాగంగా ఆదివారము జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి అధ్యతన విద్యా సదస్సు సూర్యాపేటలో జరిగింది. ఈ విద్యా సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సి రెడ్డి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు నర్సి రెడ్డి పాఠశాల విద్యా ప్రమాణాలు అనే అంశంపై వక్తగా మాట్లాడారు. పాఠశాలవిద్యలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని దానికి ప్రభుత్వం ఒక రాజకీయ నిర్ణయమైనా తీర్మానాలు చేసి కమిషన్ ఏర్పాటు చేసి దాని ప్రకారం అమలు చేయాలని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగు చేయుటకు గత ప్రభుత్వాలు ఆపరేషన్ బ్లాక్ బోర్డ్, ఎపెప్, డిపెప్ మొదలైన స్కీంలను ఫోన్ చేసిందని తెలిపారు. విద్యలో జ్ఞానము అవగాహన అన్వయం ద్వారా విద్యా నైపుణ్యాలను పెంచవచ్చని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రైమరీని ప్రారంభించడం అనుకూల అంశం కానీ ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు ఉన్న చోట యుపిఎస్‌లను హై స్కూల్స్‌గా అప్గ్రేడ్ చేయాలని సూచించారు. పాఠశాల విద్యలో పెంచటలో ఉపాధ్యాయుల తల్లిదండ్రులు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వాలు అవసరమైన మౌలిక వసతుల కల్పన ఉపాధ్యాయుల భర్తీ అవసరాన్ని కనుగొనంగా చేపట్టాలని సూచించారు. సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ విచారంగా సమస్యలపై నిక్కచ్చిగా పోరాడే సంఘం తెలిపారు. హక్కుల బాధ్యతలు సమానంగా స్వీకరిస్తూ విద్యా ప్రమాణాలు కృషికి అనునిత్యం పాటుపడే సంఘం టిఎస్యుటిఎఫ్ అని తెలిపారు. ప్రభుత్వ విచారంగం పట్ల విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చిందని దీనికి సమాజం మొత్తం కారణమని తెలిపారు. ఒకేసారి గురుకుల పాఠశాల స్థాపన తమ ప్రభుత్వంలో కొంత కష్ట సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన భోజనం చేసే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. విద్యరంగాన్ని కాపాడే విషయంలో నాయకత్వానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కే జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవి మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్. ధనమూర్తి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జి. రమేష్ బాబు, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అంద్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ జే.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కె. అరుణ, భారతి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె కమల, జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి దామోదర్ రవీందర్, పాపిరెడ్డి నాగేశ్వరరావు, ఆడం వి రమేష్, ఎస్ సోమయ్య, జిల్లా కార్యదర్శులు, కమిటీల కన్వీనర్లు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ ఆర్థిక చేయూత



అడ్డగూడూరు ప్రభాతవార్త:

నిరుపేద మృతుడి కుటుంబానికి గ్రామ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆర్థిక చేయూ తనందించారు. మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన నిరుపేద రాయల సామేలు(75) భార్య కొన్నేళ్ల క్రితం మృతి చెందింది. తన ఒక్కగానొక్క కుమారుడు మానసిక దివ్యాంగుడుతో కలిసి పూరిగుడిసెలో నివసించేవాడు. ఈ నేపథ్యంలో ఒటరితనంలో వృద్ధాప్యం తోడై అనారోగ్యంతో బాధపడుతూ సామేలు ఇటీవల మృతి చెందాడు. మృతుడి పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక సాయం అందించాలని కోరుతూ ఓ యువకుడు ఆ గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. ప్రతి ఒక్కదాత నేనున్నానంటూ ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని పంపించారు. దాతల ద్వారా సేకరించిన రూ.22వేలు ఆదివారం మృతుడు సోదరులకు అందజేశారు. వాట్సప్ గ్రూప్‌లో ఆర్థిక సహాకారలు అందించిన దాతలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ననుబోతు మల్లేష్, రాయల భాస్కర్, తలపాక మహేష్, మందుల మల్లేష్, కంబాల మల్లేష్, తోట క్రిష్టయ్య, పురుగుల దశరథ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# వర్షాల వల్ల గోడలు నాని కూలిన ఇల్లు

## - ఆదుకోవాలని వేడ్కోలు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 15వ వార్డులో రావిచెట్టు సెంటర్ వద్దఉన్న పొనుగుపాటి వెంకటేశ్వరరావు ఇల్లు వర్షాల వల్ల నీటికి నాని కూలిపోయిందని బాధితుడుపేర్కొన్నారు. ఈ ఇంటిలో పిల్లుట్ల నరేష్ కుటుంబం అద్దెకు ఉంటుండగా ఆదివారం మధ్యాహ్నం ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడంతో ఇంటిలో ఉన్న టివి, ల్యాప్‌టాప్, ఫ్రిజ్, కూలర్, ఇతర వంట సామాన్లు, ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైందని ఇంటిలో కిరాయిదారుడు నరేష్ తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు పేర్కొన్నారు. కూలిన ఇంటిని 15, 16 వార్డుల కౌన్సిలర్లు కెఎల్ఎన్.రావు, కారింగుల విజయ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినష్ట పరిహారం అందేలా చూస్తామని ఇంటి యజమానికి హామీ ఇచ్చి ఓదార్చారు.

# రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



అడ్డగూడూరు ప్రభాతవార్త:

ఎన్నికల ముందు రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ హామీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం కార్యవర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. ఆదివారం డి.రేపాక గ్రామశాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని మండిపడ్డారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీతో పాటు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. గ్రామ శాఖ కార్యదర్శిగా శీలం శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి బర్రు అనిల్ కుమార్, నాయకులు వాళ్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య, చిత్తలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన షేక్ మోసీన్ పాషా(25) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం గ్రామ యువకులు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శీల నరేందర్, శీల మహేందర్, శీలా రామకృష్ణ, శీల ఎలేందర్, శీల మహేష్, ముద్రబోయిన కృష్ణ, చౌగొని రాంబాబు, కమ్మంపాటి నాగరాజ్, గూడ మహేష్, శీల అయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

## -యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి డిమాండ్

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 29,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఖమ్మంలో ప్రభుత్వ యూనిర్శిటీ ఏర్పాటు ఈ విద్యా సంవత్సరమే ప్రకటించాలని లేదా జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కలిపి క్లస్టర్ యూనివర్శిటీగా వెంటనే ప్రకటించాలని, యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ డిమాండ్ చేసింది. అందుకోసం స్థానిక మంత్రులు కృషి చేయాలని కోరారు. ఆదివారం సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన స్థానిక విడిఓ కాలనీలో జరిగిన కార్యవర్గ సమావేశం ఈ మేరకు తీర్మానించింది. సమావేశ వివరాలు విలేకరుల సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్‌కుమార్ పత్రికలకు వెల్లడించారు. ఇటీవల జరిగిన యస్ఆర్‌బిజియన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కళాశాల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు. యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలలో 13పిజీ కోర్సులు నిర్వహిస్తు న్నప్పటికీ వసతులు తరగతులకు లేకపోవడం శోచనీయమన్నారు. ఖాళీ చేసిన కూరగాయల మార్కెట్ స్థలం కళాశాలది కళాశాలకిచ్చి దానిలో బిజీ తరగతులు కోసం లెక్చరర్ వాళ్ల నిర్మించాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు, ఐటి హబ్‌లను విశాలమైన ప్రదేశాలకు తరలించే పక్షంలో ఆ భవనాలను యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. అనేక ఏండ్లుగా చెల్లించిన కూడా బిల్డింగ్ అద్దె ఉన్నతాధికారులు వద్ద పోగువడి ఉన్నందున కళాశాల మరమ్మత్తులు కొరకు దానిని కళాశాలకు విడుదల చేయాలని కోరారు. కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు పేరును ఇల్లెందు క్రాస్‌రోడ్డు లేదా లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. యస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదల, అభివృద్ధి కోసం పూర్వవిద్యార్థిసంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. కార్యవర్గ సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గ సభ్యులు యస్. మణిభూష నాచారి,యం.గుట్టయ్య, ఊడుగు వెంకటేశ్వర్లు, నాళ్ల భానుచందర్, కటెకోల చిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పన్ను ఎగవేత..!

- వినియోగదారులకు శఠగోపం..!!
- దమ్మపేటలో ఓ ఆటో మొబైల్ నిర్వాహకుని అక్రమ దందా.!
- దర్జాగా ద్వితీయ శ్రేణి వస్తువుల విక్రయాలు
- ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం
- సేల్ టాక్స్ అధికారులకు ఏడాదికి రెండు సార్లు ముడుపులు..?







దమ్మపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

దర్జాగా సెకెండ్ క్వాలిటీ వస్తువలను విక్రయిస్తు ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తూ జీరో దందాకు పాల్పడుతూ ప్రభుత్వానికి పన్నులు ఎగవేసి వినియోగదారులకు మక్కులు చూపిస్తూ శఠగోపం పెడుతున్న వైనం ఇది. దమ్మపేట మండల కేంద్రంలో వెంకటలక్ష్మి ఆటోమొబైల్ నిర్వహిస్తున్న వ్యాపారి ఢిల్లీ, ముంబాయి, హైదరాబాద్, విజయవాడ ఆటోనగర్ నుండి ఎటువంటి అనుమతులు లేని ద్విచక్రవాహనం మొదలు కొని ట్రాక్టర్ల స్పేర్ పార్ట్‌ల వరకూ విక్రయాలను ఎటువంటి బిల్లులు లేకుండా యదేశ్చగా నిర్వహిస్తున్న వైనం ఇది. దమ్మపేట మండలం ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అమాయక గిరిజనులనే లక్ష్యంగా చేసుకొని వారు అవసరాలను ఆసరాగా చేసుకొని రైతుల తాలూకా అవసరాలను లక్ష్యం చేసుకొని నాసిరకపు ఆటో స్పేర్ పార్ట్‌లను వినియోగ దారులకు అంటకడుతుండటమే కాకుండా ఏ స్పేర్ పార్ట్‌కి వినియోగదారులకు బిల్లులు ఇవ్వక పోవడం వారు ఆటోలు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్‌లు మరలా మరలా మరమ్మత్తులకు గురి కావడంతో తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి నాసిరకం స్పేర్ పార్ట్స్ ను చౌక ధరలకు కొని అధిక ధరలకు విక్రయించడమే కాకుండా బిల్లులు ఇవ్వకుండా దోచుకుంటున్నారని మండలంలోని చెందిన నాగేశ్వరరావు అనే రైతు, పట్వారిగూడెం గ్రామానికి చెందిన రమేష్ ఆటో కార్మికుడు, అచ్యుతాపురానికి చెందిన ఏసు అనే మరో కార్మికుడు, లింగాలపల్లికి చెందిన సూరయ్య, చెన్నయ్య అనే రైతులు ప్రభాతవార్త వద్ద ఈ ఆటోమొబైల్ చేస్తున్న మోసాన్ని తెలియజేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే స్పేర్ పార్ట్స్‌కు ఎటువంటి బిల్లులు లేకుండా ఇక్కడకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారని దీనిపై సేల్ టాక్స్ అధికారులు ఈ వ్యాపారిపై ఉదాసీన వైఖరితో పట్టించుకోకపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని వాహనాలకు సంబంధించి విడి పరిక రాల కొరత తీవ్రంగా ఉండటంతో వినియో గదారులు చేసేది ఏమీ లేక ఈ వెంకటలక్ష్మి ఆటోమొ బైల్స్ వద్దకు తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చినప్పుడు వినియోగదారుల నుండి బిల్లులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని వారు పేర్కొన్నారు. వెంకట లక్ష్మి ఆటోమొబైల్ వ్యాపారిపై అధికారులు ఎవ్వరూ పట్టించుకోక పోవడం ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటంపై కొంతమంది వినియోగదారులు ప్రభాతవార్తకు సమాచారం అందించారు. దీనిపై గత కొంతకాలంగా ప్రభాతవార్త నిఘా పెట్టడంతో కొన్ని విషయాలు బయటకు వచ్చాయి. ఈ వ్యాపారి కొందరి మధ్యవర్తుల ద్వారా వాహనాలకు సంబంధించిన విడి పరికరాలను స్మగ్లర్ల వద్ద నుండి కొనుగోలు చేస్తాడని కొనుగోలు చేసే దానికి ఎటువంటి బిల్లులు ఉండవని నామమాత్రంగా 1 లేదా 2 వస్తువులకు బిల్లులు తీసుకువచ్చి వాటి ద్వారా మిగతా వస్తువులను అక్రమంగా ఈషాప్‌కు తరలిస్తున్నారని ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై సేల్ టాక్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించక పోవడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని వినియోగ దారులు స్పష్టం చేస్తున్నారు. ఇంజన్ ఆయిల్‌పై ఈ వ్యక్తి పూర్తి స్థాయిలో అక్రమ దందా నిర్వహిస్తున్నాడని టిన్‌పై ఉండే లేబుల్‌కి దానిలో ఉండే ఇంజన్ ఆయిల్‌కు ఏ మాత్రం సంబంధం ఉండటం లేదని దీంతో వాహనాలు కొద్ది కాలానికే మరమ్మత్తులకు వస్తున్నాయని సెకెండ్ హ్యాండ్‌కు కూడా అమ్ముబయే పరిస్థితి లేదని పలువురు తెలియజేస్తున్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయానికి ట్రాక్టర్‌ల ద్వారా ఉపయోగించే పరికరాలను సైతం అత్యధిక రేట్లు తీసుకొని నాసిరకం బ్లేడ్లు, డిస్కులు ఇవ్వడం వల్లన వాటితో రైతులు వ్యవసాయం చేయలేక సత్తుపల్లి, కొత్తగూడెం ఇతర ప్రాంతాలకు వెళ్లి నేరుగా కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఈ వ్యాపారి ఎంఆర్ఎఫ్ టైర్ల షోరూమ్‌కు ఎటువంటి అనుమతులు లేక పోయినా ఆ కంపెనీ లెటర్ ప్యాడ్‌పై అమ్మకాలు కొనసాగిస్తూ ఎంఆర్ఎఫ్ లోగోతో బిల్లులను సైతం ఇస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. ఖమ్మం జిల్లా వివిఎంబంజర్‌లో ఉన్న ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూమ్ నుండి సరుకును ఇక్కడకు తీసుకువచ్చి షోరూమ్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తూ వినియోగదారుల నుండి ఇష్టానుసారంగా డబ్బులు దోచుకుంటున్నారని దీనిపై సేల్స్ టాక్స్ అధికారులు దృష్టి పెట్టాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు. గతంలో ఎంఆర్ఎఫ్ టైర్లు కంపెనీకి చెందిన కొంతమంది అధికారులు దమ్మపేట మండల కేంద్రంలో వెంకటలక్ష్మి ఆటో మొబైల్స్ యజమాని అనుమతులు లేకుండా కనీసం అక్కడ డిస్ట్రిబ్యూటర్ లేకుండా ఎంఆర్ఎఫ్ టైర్‌లు అమ్ముతూ తమ సంస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్నాడని ఆ వ్యాపారి షాప్‌ని పరిశీలించడానికి వచ్చే సందర్భంలో విషయం తెలుసుకున సదరు వ్యాపారి అక్కడ ఉన్న ఎంఆర్ఎఫ్ బోర్డులు, హోర్డింగ్‌లను ఆగమేఘాల మీద తొలగించి షాప్‌పై భాగంలో కనబడకుండా ఉంచినట్లు ప్రత్యక్ష సాక్షులు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ విషయంపై సదరు వ్యాపారిని ప్రభాతవార్త ప్రశ్నించగా తాను సంవత్సరానికి రెండుమార్లు భారీ మొత్తంలో సేల్‌టాక్స్ అధికారులకు ముడుపులు చెల్లిస్తానని జిఎస్‌టి విషయంలో తన ఆడిటర్ చూసుకుంటాడని ఇది అందరూ నిర్వహించే అక్రమ వ్యాపారమే అని అధికారులు, ఆడిటర్ల సపోర్ట్ ఉన్నంత వరకూ తనకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆశ్చర్యకరమైన సమాధానం తెలియజేశాడు. ఈ విషయంపై హైదరాబాద్ జిఎస్‌టి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నిఘా ఎస్‌పి స్థాయి అధికారి ప్రభాతవార్తతో మాట్లాడుతూ దమ్మపేట వెంకటలక్ష్మి ఆటో మొబైల్స్ పై 17 ఫిర్యాదులు ఉన్నాయని తాము దానిపై దృష్టి సారించామని అన్నారు. వినియోగదారుల నుండి కూడా జిల్లా సేల్ టాక్స్ అధికారులకు సైతం ఫిర్యాదులు అందాయని ఈ ఆటోమొబైల్స్ పై సేల్‌టాక్స్ అధికారులను అప్రమత్తం చేసి జిల్లా స్థాయి జిఎస్‌టి అధికారులతో సమన్వయ పరిచి చర్యలు తీసుకుంటామని అవసరమైతే చట్ట ప్రకారం షాప్‌ను సీజ్ చేసి ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తున్నందుకు, వినియోగదారులను మోస గిస్తున్నందుకు అరెస్టులు సైతం చేస్తామని స్పష్టం చేశారు.

# మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం

## -పేదల ప్రజల కడుపు నింపుతున్న వైనం

## -148వ వారానికి చేరిన ఘనకార్యం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని ప్రముఖులంతా కలిసి తమ సహృదయంతో పేద ప్రజలు కడుపు నింపాలనే ఆకాంక్షతో ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమం చేపట్టే బృహత్తర కార్యాన్ని తలపెట్టారు. తమ స్నేహితుల, బంధువుల శుభకార్యాలకు తమను దాతలుగా ప్రోత్సహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ఈ తరుణంలో 29వ తేదీ నాటికి 148వ వారం ఈ కార్యం సాగింది. ఆదివారం మద్ది వెంకటేశ్వర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తల్లి మద్ది నర్సమ్మ, కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200ల మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ బాధ్యతగా పేదలకు సహాయం అందించాలని మీ కోసం మేమున్నాం టీం ఛైర్మన్ లయన్ నీలిప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అన్నదాతల కుటుంబసభ్యులు మద్ది లక్ష్మీ, నరసింహారెడ్డి, పరిటాల రమణ, ముమ్మనేని అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, పుప్పాల వెంకటరమణ, దొడ్డి రమణారావు, సూరిబాబు, కొమరవరపు రవి, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

దసరా పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్



పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు సాయంకాల వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బాలశౌరి, అప్పిరెడ్డి, అచ్చయ్యలు మాట్లాడుతూ 45రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం 80 ఫీట్ల జాయింట్ వీల్, బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖ ద్వారం, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, క్రాస్ వింగ్‌తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపుమురళి, పాలెపు వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు బిగ్‌షాక్..

## భారీగా పెరిగిన ధరలు

కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

సామాన్యులకు మరోసారి బిగ్‌షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై రూ. 20 నుండి 45 వరకు, వెల్లుల్లి కిలో రూ. 300 నుంచి 360, అల్లం కిలో రూ. 100 నుంచి రూ. 150, ఎండు మిర్చి రూ. 200 నుంచి రూ. 240కు, పెసరపప్పు రూ. 150, మినపప్పు రూ. 135, కందిపప్పు రూ. 150 నుంచి రూ. 175కు పెరిగాయి. ఉల్లి ధరలు కేజీ రూ. 60కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లు పరిశీలన

***పాలకుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***

పాలకుర్తి మండలకేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ చెరువు దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న ఆదివారం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ



పండుగ ఏర్పాట్లకు అధికారులతో బతుకమ్మ పండుగ పట్టణకేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూలకుండీలు, విద్యుత్ లైట్లు, పాలకుర్తి చెరువు దగ్గర ఒక చిన్నకుంటలాగా ఏర్పాటుచేసి దానిలోనీరు నింపాలని అధికారులకు తెలియచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు బార్గవ్, పెనుగొండ రమేష్, కామరపు సునీల్, ఆకుల నాగరాజు, జీడి సోమన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జి జనార్దన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

***తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు రాధికా, స్పందన ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ మండల యువనాయకులు బైకాని బాలరాజ్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి గాను 50కేజీల బియ్యంను, సరిపడ నగదును సాయంగా అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, అర్జుల సుధాకర్‌రెడ్డి, ఎండి.యాకూబ్, శ్రావణ్‌రెడ్డి, తలకొక్కుల రవీందర్, దామెర ప్రసాద్, కొయ్యడరాజు, మైఖేల్, ప్రభాకర్, థామస్, సుంకరి యాదగిరి, బత్తుల వెంకటేశ్, అశోక్, సుధాకర్, గన్యా, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో సత్తా చాటిన పాలకుర్తి ప్రభుత్వ గురుకుల బాలికలు

***పాలకుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***



పాలకుర్తి మండలకేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలస్థాయి బాలికల క్రీడలు మండలకేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలోజరిగాయి. ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఈక్రీడా పోటీలలో మండలంలోని 20ప్రభుత్వ పాఠశాల బాలికలు పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల, కళాశాల బాలికలు అండర్ 17స్థాయి కబడ్డీలో మొదటి బహుమతి సాధించగా అండర్-17స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమతి, అండర్ 14స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమంతి సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు క్రీడలలో తమ అద్భుత ప్రతిభ కనబర్చే విధంగా తయారుచేసిన స్తానిక పీఈటీ పీడీలను అభినందించారు.

## పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

***తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***



పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన గొంతుక వినిపించింది సీపీఎం పార్టీ మాత్రమేనని, కార్యకర్తలు పార్టీని బలోపేతం కోసం సైనికుల్లా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆదివారం పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలం పోతారం గ్రామంలోసీపీఎం గ్రామశాఖ మహాసభ ప్రారంభ సూచికగా పార్టీజెండాను రాపర్తి రాజు ఆవిష్కరించారు. గ్రామంలోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం సీపీఎం సీనియర్ నాయకులు నారోజు రామచంద్రం అధ్యక్షతన నూతన గ్రామశాఖ కార్యదర్శిగా సుంకు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో రాపర్తిరాజు పాల్గొని మాట్లాడారు. సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, నాయకులు సుంకు రాజు, ఎండబట్ల కుమారస్వామి, కనకయ్య, శ్రీను, సోమరాజు, బాలరాజు, సాయిలు, బాలయ్య, పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం

***బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***



ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ నాల్గవ గ్రామశాఖ మహాసభల సందర్భంగా అహల్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రి అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల ఎజెండాగా పనిచేసే సీపీఎం పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో సీపీఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సీపీఎం పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు. కేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు, బచ్చన్నపేట కార్యదర్శిగా శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇమ్మడి గాల్‌రెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి, జైపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహులు, లక్ష్మణ్, తుడుం మధు, అనిత పాల్గొన్నారు.

# చిన్నప్పటినుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

***బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామంలో పరిచయం చేయడం జరిగింది.చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని, భగవద్గీత చదివి అందులో సారాంశాన్ని అర్థం చేసుకొని ధర్మబద్ధమైన జీవితం సాగించాలని శ్రీకృష్ణ భగవానుడు స్వయంగా పరమాత్మ అంశయే భూమి మీద పుట్టి ఈ జగత్తుకు తన సందేశాన్ని భగవద్గీత ద్వారా తెలిపారు. అటువంటి పరమ పవిత్రమైన భగవద్గీతను మన జీవితాల్లోకి ఆహ్వానించి ప్రతీ ఇంటిలో ఉంచుకొని చదివి జీవితంలో ఆచరించాలని ముఖ్యమైన యోగములు చేస్తూ మోక్షం పొందుటకు ప్రయత్నం చేయాలని తెలిపారు. నేటి కాలంలో మానవుడు ప్రపంచ కార్యక్రమాల్లో మునిగి తేలుతూ దైవాన్ని మరిచిపోతున్నాడని నిరంతరం ఆశతో కూడినటువంటి గుణాల చేత చిక్కి డబ్బు సంపాదన వెంట పరిగెడుతూ దైవము చెప్పిన విషయాన్ని మరిచిపోయి దైవధ్యాస మరిచిపోయి అనేక పాపకార్యములు చేస్తున్నారని అటువంటివారు తప్పకుండా భగవద్గీత చదివి ఆత్మజ్ఞానము తెలుసుకోవాలని కోరారు. జ్ఞానవేదిక భువనగిరి, చేర్యాల,జనగామ, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేందర్, లతా, పంచాక్షరి, లావణ్య, రామరాజు, కవిత, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ, మధుకర్, కోటి, లింగస్వామి, రమాదేవి, శ్రీజ, ధనలక్ష్మి, శివరామకృష్ణ, సుకన్య, రామకృష్ణ, సూరజ్, జయమ్మ, రాజేశ్వరి, భావన,యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

## ఈదులూరు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

### సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి




**కట్టంగూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త** మండలంలోని ఈదులూరు నుంచి పరడ వరకు,ఈదులూరు నుండి శాపల్లి వరకూ ఉన్న రోడ్డు గుంతల మయమై ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుందని రోడ్డును మరమ్మత్తులు వెంటనే చేపట్టలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిట సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని ఈదులూరు లో ఆ పార్టీ 20వ శాఖ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదులూరు నుండి పరడా ఎక్స్‌రోడ్డు వరకు గల రోడ్డు గుంతలమయంగా మారి అస్తవ్యస్తంగా మారిందన్నారు. తక్షణమే అట్టి రోడ్లను మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కట్టంగూర్ నుంచి ఈదులూరు వరకు రోడ్డును కూడా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.మరమ్మతులు చేపట్టాలని అనేకమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, గ్రామ చెరువు నీటిని కాలువ ద్వారా ఎర్రకుంట, రాయికుంట కాలువ పెండింగ్ పనుల్ని జరిపి నింపాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు సీనియర్ సభ్యులు గద్దపాటి రాములు జెండా మహాసభ ఆవిష్కరించారు. అనంతరం నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా మారభోయిన లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శిగా నార్ల రాజులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఆపార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు,వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,మండల కమిటీ సభ్యులు మురారి మోహన్,చిలుముల రామస్వామి దండెంపల్లి శ్రీను, గుడుగుంట్ల రామక్రిష్ణ,శాఖకార్యదర్శి మారబోయిన లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి నార్ల రాజు,కర్నాటి రాములు,దండెంపల్లి సత్తయ్య,డి,లింగయ్య,డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు వావిలాల విద్యార్థులు

***జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***

జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో విద్యాశాఖ ఎస్సీ ఈ ఆర్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలలో పాలకుర్తి మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ వావిలాల విద్యార్థినిలు ప్రథమస్థానంలో నిలిచి వచ్చేనెలలో రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో జరగబోయే పోటీలలో పాల్గొననున్నారని డీఈవో కె కె.రాము తెలిపారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ జానపదమంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాల కలయికను ప్రతిబింబిస్తాయని తెలిపారు. విద్యార్థులకు విభిన్న సంస్కృతుల పట్ల అవగాహన కూడా ఏర్పడుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కొనుకటి రాణి, సభ్యులు మహాత్మా హెల్పింగ్‌హానయండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య విద్యార్థులను, పోటీకి విద్యార్థులను ప్రోత్సహించిన బి.కవిత, ఉపాధ్యాయులను అభినందించారు.

## వాసవి వినతి క్లబ్ గెలాక్సీ జనగామకు అవార్డుల పంట

***జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :***



సికింద్రాబాద్ తాజ్ మహల్ హోటల్‌లో ఆదివారం జరిగిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్‌లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటుచేసిన సేవలను గుర్తించి బ్లడ్ డొనేషన్, ప్లాంటేసన్, డాన్ టు డేస్‌ప్రోగ్రాం సీడ్ బాల్స్ ఇంకా ఇతర కార్యక్రమాలను జనగామలోనిర్వహించినందుకు గాను రానిసుబోదోత్సవం ప్రోగ్రాంలో అవార్డులను అందచేశారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ పూసనాల శ్రీవల్లి, గాదె పావని, బజ్జూరి పావని లను రీజియన్‌చైర్మన్ సుబోధ గుప్తా, విట్యాల రమేష్, భానూరి నరసింహులు, మహంకాళి ఉమామహేశ్వర్ గుప్తా, గందే వేణు, ఐత శ్రీకాంత్ అభినందించారు.

# ప్రజల్లో తిరుగుబాటు తప్పదు

**- అధైర్యపడొద్దు అండగా ఉంటా - ప్రజల పక్షాన పోరాడుతా**

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో హైడ్రా పలు కాలనీల్లో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అధికారులు ఒకవైపు సర్వే చేపట్టడం మరోవైపు ప్రజలు ఆందోళనకు దిగడం, రాజకీయ పక్షాల నాయకుల మద్దతు కూడగట్టడం తదితర పరిణామాలు నాలుగైదు రోజులుగా సూర్యాపేట పట్టణంలో చోటు చేసుకున్నాయి. అధికారుల సర్వేతో ప్రజలు అప్రమత్తమయ్యారు. కూల్చివేతలే ప్రారంభిస్తే ఎలా ప్రతిఘటించాలో, నిలిపి వేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచన చేస్తున్నారు. ప్రభుత్వమే అనుమతి ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి సహకరించిందని అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ తమ వద్ద ఉన్నాయని ఈ నేపథ్యంలో హైడ్రా పేరుతో అక్రమ కట్టడానికి ఎలా కూల్చివేస్తారని సూర్యాపేట పట్టణంలోని పలు కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అఖిల పక్ష నాయకుల మద్దతును కూడగట్టుకొని ఎలా కూల్చివేస్తారని సూర్యాపేట పట్టణంలోని పలు కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అఖిలపక్ష నాయకుల మద్దతును కూడగట్టుకుని కూల్చివేతలను ఆపేందుకు ఇప్పటి నుంచి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారము సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి వందలాది కుటుంబాలు వచ్చి ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వారిలో కొండంత ధైర్యాన్ని నింపారు. ధైర్య పడొద్దు అండగా ఉంటామని ప్రభుత్వంపై పోరు సాగిద్దామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల పక్షాన పోరాడేది టిఆర్ఎస్ మాత్రమే అన్నారు. ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతితో చట్టబద్ధంగా ఇళ్ల



నిర్మాణము జరిగిందని జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేస్తుందన్నారు. హైడ్రాను ప్రయోగించి ఏళ్ళ క్రితం నిర్మించుకున్న ఇళ్లను నేలమట్టం చేయాలనుకోవడం సరైనది కాదన్నారు. ప్రజలను కన్నీళ్లు పెట్టించడం మానవత్వం అనిపించుకోదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను మంర్చిపోయిన కాంగ్రెస్ అరాచకాలు చేస్తుంటే ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదన్నారు. ఐదు రోజులుగా సూర్యాపేట పట్టణంలోని పలు కాలనీ వాసులు నిద్రాహారాలు మాని భయాందోళన చెందుతున్న నేపథ్యంలో వారికి భరోసా ఇచ్చారు. అండగా ఉంటానని కొండంత ధైర్యం చెప్పారు. టి.ఆర్.ఎస్. ప్రజలకు అండగా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి జీవితాలతో చెలగాటమాడుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అరాచకాలను మానుకోవాలని సూచించారు. ఏళ్ల తరబడినివాసం ఉంటున్న వారికి అన్ని రకాల హక్కులు ఉన్నాయని అందుకు సంబంధించి పూర్తిస్థాయి అగ్రిమెంట్లు ఆధారాలు ఉన్న విషయాన్ని జగదీశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.

# బూరుగు పెద్ద మల్లయ్య సేవలు అభినందనీయం





**- విగ్రహ ఆవిష్కరణ చేసిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్**

**- ఎంపి రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే బాలు నాయక్**

**చింతపల్లి,28సెప్టెంబర్,ప్రభాతవార్త:** బూరుగు పెద్దమల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా చింతపల్లి మండలం నెల్వాలపల్లి గ్రామంలో ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు శనివారం గ్రామంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ , దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్,ఎంపి రఘువీర్‌రెడ్డిలు హాజరై విగ్రహావిష్కరణ గావించి పూలమాల వేసి నివాళలుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమల్లయ్య సేవలు చిరస్మరణీయం అని , ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. మంచితనానికి మారు పేరుగా ఆ గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాల అభిమానిస్తారని తెలిపారు.అంతకుముందు విగ్రహావిష్కరణకు వస్తున్న మంత్రి బండి సంజయ్‌ను కురుమేడు గ్రామం వద్ద గ్రామస్తులు పార్టీ నాయకులు వారికి ఘన స్వాగతం పలికి వినతి పత్రం అందించారు. కుర్మేడు గ్రామస్తులు తలపెట్టి రీజినల్ రింగ్‌రోడ్,ఔటర్ రింగ్‌రోడ్‌కు 30 కి.మీ. వెలుపల ప్రతిపాదించారు కానీ అంతకు ముందు ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్లాన్ ప్రకారం కాకుండా కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని మరొక అలైన్‌మెంట్ ప్రతిపాదించారు. కొత్తగా ప్రతిపాదించిన అలైన్‌మెంట్ సారంపేటతండా, బట్లపల్లి, కిష్టరాయినిపల్లి, సాయిరెడ్డి గూడెం, కుర్మపల్ల, కుర్మేడు, బ్రహ్మణపల్లి, మాడుగుల, నల్లచెరువు అమంగల్ ద్వారా వ్యవసాయానికి అనుకూలమైన భూముల ద్వారా వెళుతుందని ,కొత్తగా ప్రతిపాదించిన అలైన్‌మెంట్ నాగార్జున సాగర్ ఎక్స్‌రోడ్‌నుండి ఒక కిలోమీటర్ వెలుపల వెళుతుంది, కుర్మేడు జంక్షన్ దగ్గర దాదాపు 300 ఎకరాల భూబి టౌన్



ప్లానింగ్‌లో పోతుందని, ఇక్కడ అందరూ చిన్న సన్నకారు రైతులు, ఎస్సీ,బిసి వర్గాలవారి పొలాలు పోతున్నాయని , కొత్తగా ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌వల్ల రెండు,మూడు వందల రైతుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేధన వ్యక్తం చేస్తూ మొదటగా ప్రతిపాదించిన అలైన్‌మెంట్ దాదాపు ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉండటంవల్ల వ్యవసాయానికి నష్టం తక్కువ వాటిల్లుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్;టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,దొంతం సంజీవరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,మునుగోడు మాజి శాసన సభ్యులు ఉజ్జిని యాదగిరిరావు, పల్ల వెంకట్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ధ్వంసం చేసిన అలుగును పరిశీలించిన అధికారులు



**పెన్‌పహాడ్,29సెప్టెంబర్,ప్రభాతవార్త:** గ్రామశివారులోని గౌండ్లదానికుంట అలుగును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా, ఆ సంఘటనపై ఆయకట్టు రైతులు గురువారం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే.ఫిర్యాదుకు స్పందించిన అధికారులు ఇరిగేషన్ ఐబి ఏఈ లింగయ్య,వర్క్ ఇన్స్పెక్టర్ రాములు నాయక్‌లు ఆదివారం సంఘటన స్థలానికి విచ్చేసి పరిశీలించారు. అనంతరం అలుగును ధ్వంసం చేసిన అట్టి వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్థానిక రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు దండంపల్లి దేవేందర్,జంజిరాల నరేష్, మామిడి పెద్ద వెంకన్న,మామిడి చిన వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సమాజ శ్రేయస్సు కోసం పార్టీకతీతంగా పనిచేస్తాం

**- రౌండ్ టేబుల్ సమావేశంలో మైనార్టీ నేతలు**



**నల్లగొండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలో నీ ఇదార అకామత్ ఖానాలో ఆదివారం జిల్లా కేంద్రంలోని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియోద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సొదరులు వెనుకబడిన కులాలు దేశ్శాలలో,రాష్ట్రాలలో వెనుకబాటుకు నెట ్టబడుతున్నారని ఆయన తెలిపారు. ఇటువంటి పరిణామాలు చోటు చేసుకోవడం శోచనీయమన్నారు. ముస్లిం సమాజ శ్రేయస్సు కోసం స్వార్ధ రహితంగా, పార్టీలకతీతంగా పనిచేసే నాయకత్వం అవసరం అన్నారు. నాయకత్వం కోసం మనం ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏరా ్పటు చేసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన అన్ని కమిటీల రిపోర్టు ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారని రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయినా ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీయం, ఇకనైనా ముస్లింలందరూ మేల్కొని ఓటు బ్యాంకే కాకుండా మన యొక్క హక్కులను కాపాడుకొని మన పేదరికం పారదోలడానికి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ పోరాటం చేయడం సమంజసంగా భావిస్తున్నామని అన్నారు. భారతదేశంలో వెనకబడిన సంచార జాతుల ముస్లింలకు రిజర్వేషన్లు ఒకప్పుడు మనకు 1946 నుండి 1955 వరకు ముస్లింలకు రిజర్వేషన్ ఉండేది. తరువాత కొన్ని రోజులకు ముస్లిం రిజర్వేషన్ తీసివేయడం జరిగింది. కావున అట్టి రిజర్వేషన్లు ముస్లింలలో ఉన్న వెనకబాటు పేదరికం పేదరికంలో ఉన్న వారికి రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. అందరూ సమానత్వం కావాలని కోరారు. నల్లగొండలో ఉన్న ముస్లిం షాదిఖానా, లతీఫ గుట్టకు రోడ్డు గురించి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎసీ ్ర అధ్యక్షులు చాంద్‌పాషా, అన్సారీ, యూసుఫ్, ఎండీ రఫీ, షఫీ, నవాజ్ ఖాన్, ఫజల్ ఖాన్, సయ్యద్ అష్రాఫ్, మొహితుల్లా, జునైద్ హష్మి, బైతుల్లా, గపూర్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లోనే తూకాలు వేయాలి

**- ప్రైవేటు గోడౌన్లకు లబ్ధి చేకూర్చే విధానాలు మార్చాలి**

**- హమాలీ కార్మికుల పొట్ట కొట్టొద్దని ఎమ్మెల్యేకు వినతి**



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డుకు సివిల్ సప్లైయ్ కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్రూట్మెంట్ బియ్యాన్ని పురుగుల సాకుతో మార్కెట్ యార్డుకు బియ్యం రాకుండా చేసి హామీలీ కార్మికుల పొట్టలు కొట్టొద్దని, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు యధావిధిగా బియ్యం వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, హమాలీ కార్మికులకు జీవన ఉపాధి సుమారు రూ.150 చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. ప్రైవేటు గోడౌన్లకు లబ్ధి చేకూర్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, వెంటనే భువనగిరి కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో బియ్యం దిగుమతి చేయుటకు మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ కార్మికులు వల్దస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కృష్ణ, జగన్, మల్లేష్, లింగస్వామి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.